జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

సంపుటి 16 సంచిక 147 విశాఖపట్నం మంగళవారం 23 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

# సాగర్ డ్యామ్‌పై హై టెన్షన్!

- ఏపీ వైపు వెళ్లేందుకు నో పర్మిషన్
- రూల్స్ మారాయంటున్న సీఆర్పీఎఫ్
- డ్యాం ఉద్యోగులపైనా ఆంక్షలు
- గేట్ల నిర్వహణ మరమ్మతులపై ఎఫెక్ట్

02



# స్నేహ గ్రూప్ సభ్యుల కోసం నూతన హౌసింగ్ కాలనీ ఏర్పాటు...

అనకాపల్లి (ప్రజాపాలన ప్రతినిధి): గత ఇరవై ఏళ్ళ కు పైగా బహుజనులందరిని ఏకతాటిపైకి తెస్తూ పదహారుకు పైగా కంపెనీలను ఏర్పాటు చేసిన స్నేహ గ్రూప్ తన సభ్యుల కోసం నూతన హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. వెంకన్న పాలెం సమీపంలో నర్సాపురం గ్రామం వద్ద స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో సభ్యులకు కో-ఆపరేటివ్ విధానంలో ఒక కాలనీ ని నిర్మిస్తున్నామని సంస్థ కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కె వి లు తెలిపారు. త్వరలో ఈ కాలనీకి సంభందించిన పూర్తి వివరాలను తెలియజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు బి అప్పారావు, ఏ. పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## భయపడొద్దు... అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగాలిస్తాం.. అంగన్వాడీలకు లోకేష్ హామీ



మంగళగిరి ప్రజాపాలన ప్రతినిధి : ఓవైపు తాను వదిలిన బాణం తిరిగి తనవైపే దూసుకురావడం, మరోవైపు సొంత పార్టీ ఎమ్మెల్యేల తిరుగుబాటుతో మతిభ్రమించిన సీఎం జగన్ విచక్షణ కోల్పోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పిచ్చివాడి చేతిలో రాయి అటు, ఇటు తిరిగి న్యాయమైన డిమాండ్ల కోసం 42 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీల వైపు మళ్లిందని వ్యాఖ్యానించారు. అంగన్వాడీలను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నియంతృత్వ పోకడలకు అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాటాకు చప్పుళ్లకు లొంగని అంగన్వాడీలు 'చలో విజయవాడ'కు పిలుపునివ్వడంతో తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు చెలరేగుతున్నాయని అన్నారు. వారికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా సంఘీభావం తెలియజేస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం మూర?పు చర్యలను విడనాడి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. జగన్ ప్రభుత్వం తొలగించే అంగన్వాడీలను టిడిపి – జనసేన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎటువంటి సర్వీసు అంతరాయం లేకుండా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## నేటి నుంచే షర్మిల ఎన్నికల ప్రచారం..

### శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం




విజయవాడ : ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రంగంలోకి దిగారు. పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ఆమె జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంతో ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకు పర్యటించనున్నారు. ఈ మేరకు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల షెడ్యూల్ ఖరారైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత షర్మిల భుజాలపై పడింది. క్షేత్రస్థాయిలో అందరిని కలుపుకొని వెళుతున్నారు. పార్టీలోకి కీలక నేతలను తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. యువతరం నేతలతో షర్మిల చర్చిస్తున్నారని తెలిసింది. వైఎస్ఆర్‌తో అనుబంధం గల నేతలతో కేవీపీ చర్చలు జరుపుతున్నారని సమాచారం. కొత్త, పాత తరం నేతల కలయికతో పార్టీని బలోపేతం చేయాలని షర్మిల భావిస్తున్నారు. నేడు శ్రీకాకుళం జిల్లా నుంచి షర్మిల పర్యటన ప్రారంభమవుతుంది. ఆ రోజున పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో పర్యటిస్తారు. ఆ మరునాడు విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో స్థానిక నేతలతో సంప్రదింపులు జరుపుతారు. 25వ తేదీన కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు, 26వ తేదీన తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లా, 27వ తేదీన కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలు, 28వ తేదీన బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, 29వ తేదీన తిరుపతి, చిత్తూర్, అన్నమయ్య జిల్లా, 30వ తేదీన శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు జిల్లాలు, 31వ తేదీన నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో షర్మిల పర్యటన కొనసాగుతుంది. ఇడుపులపాయతో షర్మిల పర్యటన ముగియనుంది.



## నేనేం నేరం చేశా?

- గుడిలోకి వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నరు
- పోలీసులను నిలదీసిన రాహుల్ గాంధీ

**గువహటి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి చేదు అనుభవం ఎదురైంది. భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉన్న రాహుల్..15వ శతాబ్దానికి చెందిన అస్సామీ సన్యాసి, పండితుడు శ్రీమంత శంకరదేవ జన్మస్థలమైన నాగావ్‌లోని బటద్రావ సత్ర ఆలయ దర్శనానికి వెళ్లారు. ఈసందర్భంగా పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. గుడి లోపలికి అనుమతించకపోవడంతో వాగ్వాదానికి దిగారు. 'నేను ఎందుకు లోపలికి వెళ్లకూడదు.. నేనేం నేరం చేశాను. నన్ను ఎందుకు అడ్డుకుంటున్నరు. మేం ఎటువంటి సమస్యలను సృష్టించాలని అనుకోవడం లేదు. కేవలం పూజలు చేసి వెళ్తాం. ఆలయంలో ఎవరు ప్రవేశించాలో కూడా ప్రధాని మోదీనే నిర్ణయిస్తారా ఏంటి?' అంటూ రాహుల్‌గాంధీ అధికారులను నిలదీశారు. అయితే మధ్యాహ్నం 3 గంటల తర్వాతే ఆలయం లోపలికి పంపిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో రాహుల్ గాంధీ అక్కడే ధర్నాకు దిగారు. నియంతృత్వ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, తమను అనుమతించే వరకు నిరసన కొనసాగిస్తామని తెలిపారు.



# జై శ్రీరాం

- అయోధ్యలో వైభవంగా ప్రతిష్ఠాపన మహోత్సవం
- రామ భక్తిలో పులకించిన దివ్య సాకేత పురి
- శాస్త్రోక్తంగా వేదపండితుల క్రతువులు
- ఛత్రం, పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రధాని
- దేశమంతా పండుగ వాతావరణం

ప్రజాపాలన ప్రతినిధి : ఐదు శతాబ్దాల కల నెరవేరింది. జై శ్రీరాం నినాదం మిన్నంటింది. విజయధ్వజాలు రెపరెపలాడాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు

(మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## విన్నకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష



విన్నకోట ప్రజాపాలన ప్రతినిధి :"జగనన్నఆరోగ్య సురక్ష రెండవ విడత " కార్యక్రమం గుడ్లవల్లేరు మండలము లోని విన్నకోట గ్రామ సచివాలయము లో సోమవారం జరిగింది. రాష్ట్ర ప్రజలందరు ఆరోగ్యంగా వుండాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్నఆరోగ్య సురక్ష రెండవ విడత" కార్యక్రమంలో ఇంటింటికి , సిహెచ్ఓలు,ఎ ఎన్ ఎమ్ లు మరియు వాలంటీర్ లు నిర్వహించిన సర్వేలో గుర్తించిన రోగులను శిబిరానికి తీసుకోని వచ్చి వారికి ప్రభుత్వ వైద్యులు మరియు వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు సర్పంచ్ ముత్యాల సాంబయ్య , డాక్టర్ గోపాల్ నాయక్ వారి వైద్య బృందం, కళ్ళ డాక్టర్ మరియు వైద్య సిబ్బంది, విన్నకోట పంచాయతీ కార్యదర్శి వి. ఎలిషారావు , సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటిర్లు, గ్రామం లోని ప్రజలు ఎక్కువ మంది హాజరై ప్రభుత్వం గ్రామ గ్రామన కల్పిస్తున్న ఆరోగ్య సురక్షా కార్యక్రమము ప్రజలందరిలో ఆరోగ్యాన్ని నింపే ఓ గొప్ప కార్యక్రమం చేపట్టిందని రెండవ విడత కూడా ఈ కార్యక్రమం చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేసారు.

## ఉవ్వెత్తున చేరికలు -ఉదయ్ శ్రీనివాస్ గెలుపు ఖాయం



పిఠాపురం ప్రజా పాలన ప్రతినిధి : పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ లోకి చేరికల పరంపర రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. కొండెవరం లో వైసీపీ, వివిధ పార్టీల నుండి ఊహించని రీతిలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ సమక్షంలో సోమవారం రాత్రి భారీ చేరికలు జరిగాయి. కొండెవరం గ్రామం అంతా ముక్తకంఠంతో జనసేనపార్టీకి మద్దతు పలికిన సందర్భం ఇక్కడ చోటుచేసుకుంది. పురుషులతో సమానంగా మహిళలు పోటీపడి జనసేనపార్టీలోకి చేరడం, అత్యధికంగా మహిళలే పాల్గొనడం మరింత ఉత్సాహం కలిగించింది. జనసేన పార్టీ నాయకులు గాది కొండబాబు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం అబ్బుర పరిచే విధంగా గ్రాండ్ సక్సెస్ అనే విధంగా నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన కొండెవరం ప్రథమ వీధుల్లో పూలవర్షం నడుమ భారీ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ఉదయ్ కి అడుగడుగునా గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ర్యాలీ అనంతరం సభా ప్రాంగణం నందు మహిళలు, పురుషులు సుమారు 1500 మంది ఉదయ్ శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో 500 మందికి పైనే మహిళలు జాయిన్ అవ్వడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి. నూతనంగా జాయిన్ ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తామని ఉదయ్ ని నెగ్గించుకుంటామని ముక్తకంఠంతో అన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామం అంతా జనసేనపార్టీకి జై కొట్టడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో పిఠాపురం నియోజకవర్గంను అభివృద్ధిలో ముందు పెట్టే బాధ్యత నాది అన్నారు. ఈ సందర్భంగా హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ శ్రేణులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలలు మరియు స్థానికలు పెద్ద ఎత్తున పోల్గొన్నారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వ దమనకాండ దుర్మార్గ చర్య



నరసాపురం, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ న్యాయంబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టిన అంగన్వాడీలపై వైసీపీ ప్రభుత్వం పాల్పడుతున్న దమన కాండను రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత 42 రోజులుగా తమ హక్కుల సాధన కోసం న్యాయబద్ధంగా పోరాడుతూ ప్రభుత్వం నుండి ఏవిధమైన స్పందనా రాకపోవడంతో కోటి సంతకాల సేకరణతో ఛలో విజయవాడ కార్యక్రమానికి తరలి వెళ్తున్న అంగన్వాడీలపై వైసిపి ప్రభుత్వం పోలీసులతో విచక్షణా రహితంగా ఆర్టీసి బస్సులలో వెళ్తున్నవారిని రోడ్డు మీదకు ఈడ్చి దమనకాండకు పాల్పడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు పోరాడుతుంటే వారిని అక్రమంగా అరెస్టుచేసి రహస్య ప్రదేశాలకు తరలించడం హేయమైన చర్యని ఆమె మండిపడ్డారు. మహిళలచేత కన్నీరు పెట్టించి వారిని క్షోభకు గురిచేయడం సరైంది కాదని దీనికి భవిష్యత్తులో అంగన్వాడీలు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం జగన్ చేతకాని తనానికి నిదర్శనమని ఆమె ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ మహిళలపై దౌర్జన్య కాండకు పాల్పడుతున్న జగన్ కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని ఇప్పటికైనా తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడిలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ముఖ్యమంత్రి జగన్ కు అంగన్వాడీలు చుక్కలు చూపించడం ఖాయమని డాక్టర్ రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు.

# "రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తాం: జాయింట్ కలెక్టర్

మచిలీపట్నం, జనవరి 22, ప్రజాపాలన :ఇటీవల తుపానుకు జిల్లాలో దెబ్బతిన్న వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు తగిన న్యాయం చేస్తామని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని స్పందన సమావేశపు మందిరంలో కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వరి కుప్పల మీద ఉన్న ధాన్యమునకు నూర్పుళ్ళు చేపట్టే విధంగా రైతులను అవగాహన పరచాలని అధికారులకు సూచించారు. కొంతమంది రైతులకు ధాన్యం బకాయిలు రావాల్సి ఉందని జేసీ దృష్టికి కమిటీ సభ్యులు తీసుకురాగా, రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి ఇప్పటి వరకు రూ.637 కోట్లు రైతుల ఖాతాలకు నగదును చెల్లించడం జరిగిందని, సాంకేతికమైన సమస్యల వల్ల పెండింగ్ ఉన్న ఖాతాలకు త్వరలో జమ చేయనున్నట్లు తెలిపారు. తడిసి రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఇదివరకే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు మాట్లాడుతూ ఆక్వా జోను పరిధిలో ఉండి అర్హత గల ఆక్వా రైతులకు విద్యుత్తు రాయితీలను అందించాలని, అదేవిధంగా రైతు భరోసా కేంద్రం పరిధిలో పశువులకు వైద్య సేవలు అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.రాజు, కమిటీ సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారుబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" లో భాగంగా "గ్రామదర్శిని" కార్యక్రమం మచిలీపట్నం నియోజకవర్గం జి. పెదపట్నం, పెదపట్నం,గ్రామంలో పర్యటించి ఇంటి ఇంటికి వెళ్లి తెదేపా సూపర్ 6 పథకాల కరపత్రాలు అందేజేసిన.మాజీ మంత్రివర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర . వారితో పాటు కుంచె నాని , గోపు సత్యనారాయణ గారి,లంకె నారాయణ ప్రసాద్, లంకే శేషగిరి , మీనవల్లి నాగేశ్వరరావు , కాకర్ల కాంతారావు , గడిదేసి ప్రభాకర్ రావు , సంధ్య , రవి , ఏసుబాబు , మండపాటి జయరాజు , తంబి , ఏడుకొండలు , చేబోయిన రంగారావు , సత్యం,పల్లపాటి సుబ్రహ్మణ్యం , తలారి రాంబాబు , ఊకంటి రాంబాబు , గుమ్మడి విద్యాసాగర్ ,తెలుగు యువత సలీం , అయ్యప్ప , రాయన శివ తదితరులు పాల్గొన్నారు.

## ఊహాగానాలతో ప్రజలను, టిడిపి, జనసేన కార్యకర్తలను అయోమయానికి గురి చేయవద్దు: బాబా ప్రసాద్

మచిలీపట్నం జనవరి 22 ప్రజాపాలన : మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మచిలీపట్నంలో ఆయన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, ఊహాగానాలతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు అంటూసోషల్ మీడియా, మీడియా వారికి తప్పుడు సమాచారం ఇస్తూ పోస్టులు పెడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను, ప్రజలను అయోమయానికి గురిచేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారుఅని,ఎక్కడ, ఎవరికి టికెట్ ఇచ్చినా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులం, కార్యకర్తలం కలిసి ఐక్యంగా పనిచేసిజగన్మోహన్ రెడ్డిని గద్దె దించడమే తెలుగుదేశం, జనసేన పార్టీల లక్ష్యం అన్నారు.ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను డిక్లర్ చేసేది చంద్రబాబు, పవన్ కళ్యాణు లుమాత్రమేనని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఎవరికి టిక్కెట్ ఇచ్చిన తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం, జనసేన అధిష్టానాలు ఇచ్చిన పిలుపుమేరకు కష్టపడి పని చేస్తాము అన్నారు. కొంతమంది వ్యక్తులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం అనవసరమైన రాద్ధాంతాలతో సోషల్ మీడియా, మీడియాల ద్వారా తప్పుడు సమాచారాలు ఇస్తూ, ప్రజలను, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను గందరగోళానికి గురి చేయొద్దని బాబా ప్రసాద్ అన్నారు.వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీల లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, అన్నం ఆనంద్, దింట కుర్తి సుధాకర్, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ పాల్గొన్నారు.



# జై శ్రీరాం

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ స్వయంగా వెండి ఛత్రం, పట్టు వస్త్రాలు తీసుకొని గర్భాలయానికి చేరుకున్నారు. ప్రధాని తోపాటు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంది బెన్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తోపాటు పూజారులు మాత్రమే గర్భాలయంలో ఉన్నారు. రాముని విగ్రహం కళ్లకు కట్టిన పసుపు వస్త్రాన్ని తొలగించగా.. మోదీతో సంకల్ప పూజ చేయించారు పండితులు. కోట్లాది మంది ప్రజలు వీక్షిస్తుండగా సోమవారం మధ్యాహ్నం 1 2.30 గంటలకు అభిజిత్ లగ్నంలో ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్య ఆలయంలో బాల రాముడిని ప్రతిష్టాపన చేశారు. అనంతరం శ్రీరాముని విగ్రహం వద్ద పూలు ఉంచి.. నమస్కరించారు. ప్రాణప్రతిష్ట సమయంలో దేవాలయం మీద హెలికాప్టర్లతో పూల వర్షం కురిపించారు. పూజల అనంతరం విగ్రహానికి హారతులు పట్టారు మోదీ. ప్రాణప్రతిష్ఠ క్రతువులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగడం విశేషం. సినీ, రాజకీయ, క్రీడలతో పాటు వివిధ రంగాల ప్రముఖులు, సాధు సంతుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

### ఐదు వందల ఏండ్ల కల

మొఘల్ వంశానికి చెందిన బాబర్.. రాముడి జన్మ స్థలాన్ని కూల్చేసి.. అక్కడ బాబ్రీ మసీదు నిర్మించాడని వివాదం 500 ఏళ్లుగా ఉంది. అప్పటి నుంచి హిందూ సంఘాలు, రాజకీయ పార్టీలు.. తిరిగి రామ జన్మభూమిని దక్కించుకోవటం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశాయి. కరసేవ ద్వారా బాబ్రీ మసీదు కూల్చివేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రామ మందిర నిర్మాణం జరిగింది. తన పురిటి గడ్డపై జగదానందన కారకుడు జానకీ ప్రాణనాయకుడు శ్రీరాముడు కొలువుదీరాడు. భారతావని పులకరించింది. శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గ్రామాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసుకొని మరీ వీక్షించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అన్నదాన కార్యక్రమాలతో పల్లె, పట్టణం సందడిగా మారింది.

## గుడ్లవల్లేరులో శ్రీరామ పతాక ఆవిష్కరణ



గుడ్లవల్లేరు ప్రజాపాలన : అయోధ్య లో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆదేశానుసారం సోమవారం గుడ్లవల్లేరులో శ్రీరామ పతాకం ఆవిష్కరించి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బండారు శ్యాంకుమార్ ముఖ్య అతిథిగా, వేద పండితులు అగ్నిహెూత్రం ఫణిగోపాల్ తదితరులు పూజాకార్యక్రమాలు జరిపి, హారతులు ఇచ్చి, ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో హైందవ ప్రముఖులు వల్లభనేని వెంకట్రావు, అట్లూరి దిలీప్, గద్దె సోమరాజు, కోలా రాధాకృష్ణ, కళ్ళేపల్లి సోమేశ్వరావు, సింగంశెట్టి ఆదినారాయణ మరియు భక్తులు విరివిగా జై శ్రీరామ్ నినాదాలిస్తూ పూజలు జరిపారు.

సత్యనారాయణ స్వామి భక్త సమాజ భజనలు

గుడ్లవల్లేరు వార్పురోడ్డులోని దాసాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక భజనలు జరిపారు. అయోధ్యలో బలరాముని ప్రతిష్ఠ సందర్భంగా సత్యన్నారాయణ స్వామి భక్త సమాజ మహిళలు రామనామ భజనలు నిర్వహించగా, దాసాంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు, హైందవ ప్రముఖులు వల్లభనేని వెంకట్రావు, డాక్టర్ మురారి సుబ్రమణ్యం, అట్లూరి దిలీప్ ల పర్యవేక్షణలో దూరశ్రవణ యంత్రాల ద్వారా గ్రామం అంతా వినిపించేట్లుగా విస్తృతమైన ఏర్పాట్లు జరిపి, ప్రసాదాలు అందించారు.

# సాగర్ డ్యామ్‌పై హై టెన్షన్!

**హాలియా:** నాగార్జున సాగర్ డ్యాంపై హైటెన్షన్ నెలకొంది. నిన్న రాత్రి నుంచి నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంపై విధులు నిర్వహిస్తున్న ఎన్ఎస్పీ ఉద్యోగులు, ఇంజినీర్లను సీఆర్ఫీఎఫ్ బలగాలు అడ్డుకున్నాయి. దీంతో డ్యాంపై ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత ఏడాది నవంబరు 29వ తేదీ అర్ధరాత్రి ఏపీ పోలీసులు, నీటి పారుదలశాఖ అధికారులు సాగర్ ప్రధాన డ్యాంపైకి వచ్చి 13వ నంబరు గేటు వరకు ఏపీ పరిధిలోకి వస్తుందంటూ ముళ్ల కంచెను, బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసు బలగాలతో ఏపీ తమ ఆధీనంలోకి తీసుకుంది. దీంతో డ్యాంకు ఇరు వైపులా ఏపీ, తెలంగాణ పోలీసు బలగాలు మోహరించడంతో నాగార్జున సాగర్ డ్యామ్ పై హైటెన్షన్ వాతావరణం కొనసాగింది. కేంద్ర జల శక్తి శాఖ జోక్యం చేసుకుని గత డిసెంబర్ 3న ప్రధాన డ్యాంపై ఏపీ, తెలంగాణకు ఇరువైపులా సీఆర్పీఎఫ్ బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. దీంతో సాగర్ డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు అధీనంలోకి తీసుకున్నాయి. అప్పటి నుంచి జనవరి 17వ తేదీ వరకు తెలంగాణ అధికారులను ప్రధాన డ్యాంకు కుడివైపున 13వ నంబరు గేటు అవతలికి సాధారణంగా వెళ్లేందుకు అనుమతిస్తున్నారే తప్పా, విధులు నిర్వహించేందుకు మాత్రం ఏపీ పరిధిలో ఉన్న కంట్రోల్ రూం వద్దకు కూడా రానివ్వలేదు. జనవరి 17న కేంద్ర జలశక్తి శాఖ సమావేశం తరువాత.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా బోర్డు పరిధిలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం సమ్మతించలేదు. అప్పటి నుంచి నిబంధనలు మారాయంటూ సీఆర్పీఎఫ్ బలగాలు ఎన్ఎస్పీ సిబ్బంది, అధికారులను ఏపీ వైపు వెళ్లకుండా 13వ నంబరు గేటు వద్దే నిలిపి వేస్తున్నారు. ఏపీ వైపు ఉన్న కంట్రోల్ రూమ్ వద్దకు సీఆర్పీఎఫ్ బలగాలు తెలంగాణ ఉద్యోగులను అనుమతించడం లేదు.

**డ్యామ్ నిర్వహణ పనులపై ప్రభావం..**

జల వివాదం కొలిక్కి రాకపోవడంతో నాగార్జున సాగర్ డ్యాం నిర్వహణ పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు ఎవరివనేది నేటికీ స్పష్టత లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ నీటి సంవత్సరం (జూన్ నుంచి మే వరకు) ప్రారంభం కావడానికి మరో ఐదు నెలల టైమే ఉండడంతో సాగర్ ప్రధాన డ్యాం నిర్వహణ పనులు చేపట్టాల్సి ఉంది. ప్రధాన డ్యాంపై కుడికాల్వ గేట్లపైన, సూట్ గేట్లు, క్రస్ట్ గేట్లకు గ్రీసింగ్, రబ్బరు సీళ్ల మరమ్మతులు, రూఫ్‌లకు సర్వీసింగ్ చేయడంవంటి పనులు చేయాల్సి ఉంది.తమ అధీనంలో ఉన్న 13వ గేటు వరకే ప్రాజెక్టు నిర్వహణ పనులు చేస్తున్నామని, డ్యాం మొత్తం అప్పగిస్తే తప్ప పూర్తి చేయలేమని తెలంగాణ అధికారులు చెబుతున్నారు. దీంతో జూన్‌లో ఎగువ నుంచి వరదలు వస్తే పరిస్థితేంటనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## మెప్మా ప్రగతి యూని ట్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని మెయిన్ బజార్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సహకారంతో ఏర్పాటు చేసిన "ప్రగతి యూనిట్" ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జ గన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ క సంఘాల సభ్యులందరికీ సుస్థిర జీవనోపాధి కల్పిం చాలనే లక్ష్యంతో మున్సిపాలిటీల్లో జగనన్న మహిళా మార్టులు, జగనన్న ఈ- మార్ట్, ఆహా క్యాంటీన్లు, అర్బ న్ మార్కెట్లు, చేయూత జీవనోపాధి యూనిట్లు వం టివి ఏర్పాటుచేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చే సేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం చే యూత, ఆసరా, సున్నా వడ్డీ, జగనన్న తోడు వంటి పథకాలతో ప్రతి సభ్యురాలని స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేలా శిక్షణ ఇచ్చి వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. ఇంటిని చక్కది ద్దుకునే మహిళలు వ్యాపారాన్ని విజయవంతంగా చే యగలరని ప్రతి మహిళ తన కాళ్ళ మీద తాను నిల బడి కుటుంబాన్ని తీర్చిదిద్దుకునేలా ప్రభుత్వం సహ కారం అందిస్తుందని చెప్పారు. ఒక్కో ప్రగతి యూనిట్ కు సగటున రూ. 2.50 లక్షల చొప్పున రుణం మంజూ రు చేసేలా మెప్మా కార్యాచరణ చేపట్టిందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెప్మా సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు

## అంగన్వాడీల వేతనాలు పెంచమంటే అక్రమ అరెస్టు చేస్తారా అరెస్టును ఖండించిన బహుజన సమాజ్ పార్టీ కడప



కడప జిల్లా ప్రజా పాలన ప్రతినిధి : కడప పట్టణం నందు బీఎస్పీ ఆఫీసులో ఈ సమావేశం నిర్వహి ంచడం జరిగింది మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లో నిర్భందిస్తారా అంటూ అగ్రహం వ్యక్తం చేశారు అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ అంగన్వాడి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా మరింత జటిలం చేసేలా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉందని వెంటనే వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని కోరారు 41 వ రోజుల నుండి అంగన్వాడీ కార్మికులు సమ్మె చేస్తుంటే జగన్ ప్రభుత్వం నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తున్నారు జగన్ ప్రభుత్వం అనేక రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు జగన్ ప్రభుత్వం వేతనాలు పెంచుతాం అంటూ హామీలు ఇచ్చి ఇప్పుడు నోటీసులు ఎస్మా లాంటి దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో అంగన్వాడి యూనియన్ల రాష్ట్ర నాయకత్వాలు నిరవధిక దీక్షకు సైతం కూర్చొని ఉన్నారని వారి ఆరోగ్యాలు దృష్టిలో పెట్టుకొని వారి యొక్క డిమాండ్ల పరిష్కరించి సమ్మెను పరిష్కరించవలసిందిగా కోరారు గ్రామాలలో తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ఎంతో కష్టపడి సేవలందిస్తున్న అంగన్వాడీలకు జగన్మోహన్ రెడ్డి గారు ఈ రకంగా విధుల్లోకి నెట్టడం సరికాదని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ ప్రభుత్వం వస్తే అంగన్వాడి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందని అంగన్వాడి కార్మికులకు అండగా ఉంటాం అన్నారు.

## స్పందన పెండింగ్ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి



మచిలీపట్నం, జనవరి 22, ప్రజాపాలన ప్రతినిధి : జాయింట్ కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమావేశమై స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వివిధ శాఖల స్పందన పెండింగ్ అర్జీలపై సమీక్షించారు. స్పందన సమావేశం ప్రారంభంలో జాయింట్ కలెక్టర్ అధికారుల హాజరు పరిశీలించి, కొంతమంది జిల్లా అధికారులు హాజరు కాకపోవడం గమనించి ఉదయం పదిన్నర గంటలకల్ల స్పందనకు హాజరుకావాలని జిల్లా అధికారులకు సూచించారు. తగిన అనుమతితో, సహేతుక కారణాలతో జిల్లా అధికారులు హాజరుకానిపక్షంలో స్పందన అర్జీలు పరిష్కారం పై, శాఖపరమైన అంశాలపై అవగాహన కలిగిన తదుపరి స్థాయి అధికారులను పంపాలని అన్నారు. స్పందన అర్జీలలో... కంకిపాడు మండలం నెప్పల్లి గ్రామానికి చెందిన చలసాని జోగేంద్రనాథ్ కోలవెన్ను గ్రామ పరిధిలో కొన్ని సర్వే నంబర్లు వక్ఫ్ భూములుగా పొరపాటున నమోదయ్యాయని వాటిని 22 ఏ నుండి తొలగించవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు గుడివాడకు చెందిన కొలుసు ప్రసాద్ తన తాత ద్వారా సంక్రమించిన భూమిని తన పేరున అడంగల్ లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవో ఎం వాణి, జడ్పీ సీఈవో జ్యోతి బసు , డీఎస్ఓ పార్వతి, డీఈవో సాహెరా సుల్తానా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిర నిర్మాణం పూర్తి కావడంమన పూర్వజన్మసుకృతం: మాజీ ఎమ్మెల్యేతంగిరాలసౌమ్య



నందిగామ జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి అయో ధ్య రామ మందిరం ప్రారంభోత్సవ పర్వదినాన్ని పు రస్కరించుకొని సోమవారం పట్టణ తెదేపా కౌన్సిలర్లు, పట్టణ తెదేపా నేతలతో కలిసి 18 వ వార్డ్ రామాల యం నందు, వాసవీమార్కెట్ నుండి మెయిన్ సెంటర్ వరకు స్వామి వారి శోభా యాత్రలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని వాసవి కన్యకావరవేశ్వరి దేవాలయమును సందర్శించి,గాంధీ సెంటర్ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వా మి వారి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ500 సంవత్సరాల హిం దువుల కల అయోధ్య రామ జన్మభూమిలో "రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి హృద యపూర్వక అభినందనలు తెలియజేశారు ఈ రామ మందిరం నిర్మాణం పూర్తి ప్రజల యొక్క పూర్వజన్మ సుకృతం అని అన్నారు

## అభివృద్ధిలో ఆదర్శంగా భీమవరం పట్టణం



భీమవరం, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రెండవ పట్టణంలో సుమారు కోటి 60 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో ఏవార్డుకు వెళ్లినా సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను ప్రజల సూచనల మేరకు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మరో ప్రక్క ప్రతిరోజు అభివృద్ధి పనులను ప్రారంభించుకుంటూ, మరిన్ని పనులకు సంబంధించి శంకుస్థాపనలను చేసుకుంటూ నిత్యం ప్రజల మధ్యనే తన పరిపాలన సాగుతుందని అన్నారు. ముందుగా రూ.64 లక్షల రూపాయలతో అభిరుచి హొటల్ నుండి శ్రీరాంపురం కల్వర్టును, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి రోడ్డు వరకు నిర్మించిన బిటి రోడ్డును ఆయన ప్రారంభించారు. స్థానిక 32వ వార్డు చెట్టుకింద సాయిబాబా గుడివద్ద 42 లక్షల 30 వేల రూపాయలతో వినాయక విగ్రహం నుండి నేతాజీ వీధి వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్, డ్రైనును, ఇదే వార్డులో 13 లక్షల రూపాయలతో ప్రశాంతి నగర్ ఏరియా నందు ఎస్ఎల్.వి టవర్స్ వరకు నిర్మాణం చేసిన సీసీ రోడ్ ను, 25 లక్షల రూపాయలతో ప్రశాంతి నగర్లోని నేతాజీ వీధిలో నిర్మాణం చేసిన సీసీ రోడ్డు, సిసి డ్రైన్ స్లాబ్ కల్వర్ట్ ను, 31వ వార్డులో 16 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన బీసీకాలనీ మెయిన్ రోడ్డును ఆయన ప్రారంభించారు. గత నాలుగున్నర ఏళ్లుగా 100 కోట్లుకు పైబడి నిధులను భీమవరం పట్టణ అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తాము పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎం ఇ త్రినాధరావు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, రెండో పట్టణ జెసిఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, కొప్పర్తి వీర రాఘవులు,కామన నాగేశ్వరరావు,ఏఎస్ రాజు, కొల్లి ప్రసాద్, రేవూరి గోగురాజు, బొర్రావాసు, చెన్ను చంటి, చెల్లబోయిన సూర్య ప్రకాష్, మానేపల్లి నాగన్న బాబు గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోన, కందికట్ల ఎడ్వర్డ్, కైలా పాండురంగారావు, అడబాల రామకృష్ణ, అడబాల దుర్గారావు, అభిరుచి వంశీ, పిప్పళ్ళ నాని, చిగురుపాటి స్వామి రాజు, ముత్యాల బుజ్జి, గొట్టుముక్కల పద్మరాజు,మెట్టా మురళి, మునగాల నరసింహమూర్తి, ఎలకల ధర్మారావు, నందమూరి ఆంజనేయులు, పళ్ళ ఏసుబాబు, తాళ్లపూడి పరమేశ్వర రావు, ముద్దే రామభద్ర గౌడ్, నిమ్మల బాలసుబ్రమణ్యం, మేక శ్రీను, ఉయ్యూరు వెంకన్న తదితరు నాయకులు పాల్గొన్నారు.

## అంటరానితనంతోనే హిందూ మతానికి దళితులు దూరం



ఎర్రగుంట్ల ప్రజాపాలన ప్రతినిధి:యర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామం లో ఇందిరా కాలనీ జరిగిన శ్రీ రాముని ఆలయం లో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరైన దండు వీరయ్య మాదిగ అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు భారతదేశంలో అయోధ్య నగరంలో అత్యంత వైభవంగా దేశ విదేశాల నుండి బాల రాముని ప్రాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి లక్షలాదిగా పాల్గొనటం గర్వకారణం. ఈ విగ్రహ ప్రతిష్ట సమాజంలోని అన్ని వర్గాల తో పాటు దళితులను కూడా సమాన గౌరవంగా చూడకపోవటంతోనే గత కొన్ని దశాబ్దాలుగా దళితులు హిందూ మతానికి అగ్రవర్ణాల వారు గ్రామాలలో దేవాలయాలలో దళితులకు ప్రవేశం కల్పించకపోవడంతో ఇతర మతాల వాళ్లను ఆశ్రయిస్తున్నారు అని చిలమకూరు ఇందిరా కాలనీలో జరిగిన శ్రీ రామాలయం పూజా కార్యక్రమానికి దండు వీరయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాంబవంతుడు దేవతల సరసన నిత్యం తిరిగిన మహోన్నత శక్తి సామర్థ్యాలు కలిగిన వారు ఆది జాంబవంతుడని, నాలుగు యుగాలుగా జీవించి అందరి ఆదర్శవంతుడు కనుక ఒంటిమిట్టలో 108 అడుగుల విగ్రహన్ని ప్రతిష్టించి ఆ ప్రాంతాన్ని పర్యటకకేంద్రంగా ఏర్పాటు చేయాలని, కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి విలేకరుల సమావేశంలో కోరారు. ఇందులో భాగంగా మృకండు ఆశ్రమానికి ఆశ్రయానికి నైరుతి దిశగా ఉన్న ఏకశృంగా శ్రీరామ్ పర్వతం ఆశ్రమానికి 100 కోట్లు కేంద్రం మంజూరు చేయాలని, శ్రీరామ అయోధ్య తీర్థ ట్రస్టు ద్వారా, మాదిగ నివాస ప్రాంతంలో రాముల నిర్మాణం తో పాటు శ్రీ ఆది జాంబవంతుని, సంత్ గురు రవిదాస్ ఆలయ నిర్మాణము 50 లక్షల రూపాయలతో దేవాలయాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డప్పు చర్మ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జమ్మలమడుగు నియోజవర్గ అధ్యక్షుడు కొమ్మురపురాముడు, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మల సహదేవుడు మాదిగ, మండల అధ్యక్షుడు బూచిపాటి రామాంజనేయులు మాదిగ, గుడిష రామయ్య మాదిగమండల ప్రధాన కార్యదర్శి పుల్లయ్య మాదిగ, గ్రామ కమిటీ నాయకులు లుదయ మాదిగ, రాంప్రసాద్ మాదిగ పరదేశి మాదిగ పాల్గొన్నారు.

## విశ్వభారతిలో ఘనంగా అక్కినేని 10వ వర్ధంతి



గుడివాడ : స్థానిక విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్లో అక్కినేని నాగేశ్వరరావు 10వ వర్ధంతిని పురష్కరించుకుని సోమవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా విశ్వభారతి చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అక్కినేని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విశ్వభారతి స్కూల్ అభవృద్ధికి అక్కినేని ఎన్నో సూచనలు, సలహాలు అందించిడం జరిగిందన్నారు. ఐఐటి పౌండేషన్ 2005 ప్రోగ్రాం ప్రారంభించడంలో అయన కీలక పాత్ర పోషించారన్నారు. తమ స్కూల్ సిల్లర్‌జూబ్లీ, పెరల్ జూబ్లీ పంక్షనలను అయన దగ్గర ఉండి చూసుకోవడం జరిగిందన్నారు అనతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

## శ్రీ విజయ సీతా రామాంజనేయ మందిరంలో చామంతుల అర్చన



మచిలీపట్నం, జనవరి 22, ప్రజాపాలన : జవ్వారుపేట శ్రీ విజయ సీతారామాంజనేయ మందిరంలో సోమవారం స్వామివారికి చామంతుల అర్చన నిర్వహించారు. అయోధ్యలో జరిగిన రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణ, హనుమాన్ చాలీసా పారాయణ, స్వామి వారికి చామంతుల అర్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణ, బాణాసంచా కాల్పులతో మారు మోగింది. భక్తులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ పాలకవర్గ సభ్యులు కారుమూరి రాజేంద్రప్రసాద్, పువ్వాడ రామ్ ప్రసాద్, దేవత ఆదిశేష నారాయణ పర్యవేక్షించారు.

## శ్రీరామ కళ్యాణ మహొత్సవం



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ :నేడు అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సంబంధించి కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వర్తక సంగం ఆధ్వర్యంలో శ్రీరామ కళ్యాణ మహొత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు వేద పండితులతో భక్తులకు శ్రీరాముని యొక్క విశిష్టత గురించి చక్కగా వివరించారు ఈ కార్యక్రమం పలువురు ఆకట్టుకునే విధంగా కళ్యాణ మహొత్సవం జరిగింది చిన్నపిల్లలు సీతారామ ఆంజనేయులు తో భక్తులను అలరించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదులు ఇచ్చి శ్రీరామ జై జై రామ అంటూ నినాదాలతో భక్తిని చాటుకున్నారు.

## అయోధ్యను తలపించిన గోకవరం

### భారీ ర్యాలీ నిర్వహించిన కంబాల



గోకవరం జనవరి జనవరి 22.: అయోధ్య నగరంలో శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన గోకవరం లో కంబాల శ్రీనివాసరావు లేఔట్ ప్రాంగణంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ధార్మికవేత్త కంబాల శ్రీనివాసరావు దంపతులు పూజలు. హెూమాలు. అభిషేకాలు నిర్వహించారు. మండలం చుట్టుపక్కల 40 గ్రామాలకు హిందూ దేవాలయాలకు కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహకారముతో దేవాలయాలు ప్రతిష్టకు సంబంధించిన నిధులు కోటి 20 లక్షలు మంజూరు చేశారు. పలు దేవాలయాలకు పంచలోహాలు విగ్రహాలను సమకూర్చారు. దేవాలయాల అభివృద్ధికి మరో 80 లక్షలు సమకూరుస్తానని అన్నారు. గోకవరంలో మొదలుకొని అచ్చుతాపురం గుమ్మల దొడ్డి రంప ఎర్రం పాలెం కామరాజుపేట కొత్తపల్లి గ్రామాలలో ర్యాలీ కంబాల శ్రీనివాసరావు నిర్వహించారు ఈ ర్యాలీలో వెయ్యి బైకులు 100 ఆటోలు 60 కారులు తో ర్యాలీ నిర్వహించారు. వచ్చినా భక్తులకు సుమారు 4000 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్య నగరంలో జరిగే విగ్రహ ప్రతిష్టాపక కార్యక్రమాన్ని భక్తులు చూసేందుకు భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అఖండ శ్రీ రామనామ జపంతో భారీ శోభాయాత్ర మండలంలో అన్ని గ్రామాలు తిరిగి గోకవరం చేరుకున్నారు.

## వెంగమ్మపురంలో ఆత్మీయ సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోట నరసింహం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: జగ్గంపేట మండలం వెంగయమ్మపురం చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తోట నరసింహం ఆయన తనయుడు తోటరాంజి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా స్థానిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు గ్రామస్తులు చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తోట నరసింహం అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


## సర్టిఫికెట్స్ పోయినవి

పారా మోసెస్ తండ్రి రాయప్ప అను అతను రామిరె డ్డిపల్లి నుండి నందిగామకు ఆటోలో ప్రయాణిస్తుండ గామార్గమధ్యలో వదవతరగతి మార్కులిస్ట ఇంట ర్ మార్కు లిస్ట డిగ్రీ మార్కులిస్టులు పోయినవి ఎవ రికైనా దొరికినట్లయితే ఈ క్రింది నెంబర్ కు సంప్రదిం చగలరు 9949378362

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 23, జనవరి 2024


# ఎనకబడ్డోల్ల బతుకు కతలు

ఎండ్లూరి సుదాకరయ్య గోరు కొందరు పెద్ద మడుసులు కుట్ర జేసి కులం పేరుతో ఊరి శివరకు నెట్టేసిన ఎనకబడ్డ జాతిలో పుట్టిండు. సిన్నప్పుడే ఆకలి రుసి తెలుసుకున్నడు. అగసాట్లు పడే సదూకున్నడు. పెద్ద సదూలే సదివిండు. ఎన్నెన్ని సురుకులు తగులు తుంటే ఓర్సుకోని సదివిండో గానీ శానా కసితో సదివిండు. గొప్ప కొలువు గూడా సంపాయించిండు. పిల్లోడిగా ఉండకాన్నుంచే ఆ అయ్యకు అచ్చర మంటే బో పేనం. ఏడో కలాసు సదివేతప్పుడే మసిబొగ్గుతో గోడల మీన కయితలు రాసేటోరంట. తోటి సావాసగాల్లు ఆయన కైతల్ని తెగ మెచ్చుకొని బుజాల మీన తువ్వాల గప్పేటోల్లంట. ఇంగ అన్నుంచి యీలు సిక్కినప్పుల్లా సుదాకరయ్య కైతలు, కతలు రాత్తానే ఉండు. అట్టా ఆయన రాసిన బొక్కుల్లో ఒకటి 'మల్లెమొగ్గల గొడుగు'. ఈ కతలన్నీ మాదిగ పల్లె బతుకుల్ని సూపెట్టేయే. వోరు పుట్టి పెరిగిన ఊరు రావికుంటపల్లెంట. ఆడ ఆయన బందూలు, ఇరుగుపొరుగుల బతుకు ల్లోని కట్టాలు, అవమానాలు, ఆకలి బాదలు ఈ కతల్లో కనబడతయి. పెకాశం జిల్లాలోని కనిగిరి సుట్టుపక్కల సదూలేని మట్టి మనుసుల బాసను ఏం మార్సకుండా, రంగులెయ్యకుండా వున్నది ఉన్నట్టు రాయడం ఈ కతల్లో పత్తేకం. వాటిల్ల ఒక్కో కత సదూతుంటే.. ఎండు తునకల్లో గోగాకేసి మసాలా ఎట్టి వండుతున్నట్టు గుమగుమ లాడుతుంటది. ఆ అయ్య రాసిన ఒక్కో కత ఇంటుంటే.. ఏడి ఏడిగా కమ్మకమ్మగా ఒక్కో ముద్ద గొంతు దిగుతున్నట్టే ఉంటది. ఈ కులపిచ్చి యవ్వారం నిన్నటిదో మొన్నటిదో గాదు. ఇప్పటికీ అదే నడుత్తుంది. బూమికి, ఊరికి దూరమై వెలివాడల్లో మగ్గుతుంది. "ఇంగెక్కడి కులం? ఎప్పుడో బొయింది" అనే పెద్ద మనుసులంతా ఒక్క పాలి మా పల్లెల్లోకి వొచ్చి తొంగి సూడండి. మా బతుకుల్లోకి వొచ్చి విశారించండి. మా అవమానాలు, ఆకల్లు, కన్నీలు, మీకు కొత్త నిజాలు సెప్తయి. వేల ఏండ్లుగా సాగుతున్న నిశిద్ద చరిత్ర కొత్త రంగు పులుముకొని పలకరిత్తది. ఊరి సివర్న వుండే మా గుడిసెల్ని దీసకపోయి మీ ఇల్ల పక్కన వెయ్యండి. మా పిల్లలకు మీ పిల్లలతో లగ్గం సెయ్యండి. అంబేద్కరయ్య సెప్పినట్టు కులాంతర వివాహాలు జరిగితేనే కులం బొయినట్టు. అందుకు మీ పెద్ద మనసులు ఒప్పుకుంటయా? ఆలోసన సెయ్యండి. ఈ పుత్తకంలో ఏదో ఒక్క విసయం గాదు. అబాగ్యుల దుక్కము, సంతసము, పౌరుశము, పట్టుదల, బలయీనత, ఆశ్యము.. ఇట్టాంటి గునాలు అన్నీ సెప్పుకొచ్చింద్రు. ఈటిల్లో సగం కతలు డప్పు సుట్టూ సెప్పు సుట్టూ తిరుగుతయి. మాదిగల సారం, సారాంశం పెకటించే గొంతులై మాటాడుతయి. "నేను గాని సుక్కేసుకొని కాక బెట్టిన పలక వాయిస్తే.. దీనెబ్బడాల! సరస్వతి గూడా ఈన అవతల బార్నాకి సిందులెయ్యకపోతే నేను మా యబ్బకి బుట్టలా" అంటడు బోడెయ్య. కిర్రు సెప్పులు కుట్టడంలో సెయ్ దిరిగిన కోటన్న "సెప్పులు మా కులదేవతలు" అని గొప్పగా సెప్పుకుంటడు. సెప్పులు గుట్టే విద్దె గురించి కోటన్న సెపితే ఇనాల: "సెంద్ర మండలం మీదికి బొయ్యే వోడికి సెప్పులు గావాల. ముండ్ల తుప్పల్లో దిరిగే వోడికీ సెప్పులు గావా ల్సిందే. సెంద్రుడు కాడికి యెగిరి బొయ్యినోడు ఎంత గొప్పో నిప్పు దగల కుండా, ముల్లుదగలకుండా ఎన్నెలంత సల్లంగుండే తోలుసెప్పులు గని పెట్టినోడు యెందులో తక్కువా?" ఇది పెద్ద కులపోల్లు బరాయించలేని ప్రశ్న. తాటి సెక్కలు వుడకేసుకు తినే పుల్లమ్మ గాంధీ మహాత్ముడి గుర్సి: "సచ్చి యాడున్నడో గాందెయ్య! మనోల్ల మీన శానా జాలి సూపిచ్చే వోడంటనే? అట్టయితే మనోల్లని వూరికి అసింట బెట్టిన సంగతి ఆ పెద్దాయనకు బాగా తెలుసుగావల్నే? వూరు వూరంతా ఒకటి గావాలని, అందరు అరిజన్లే అని ఆయన జగడం బెట్టి పోరాటం ఎందుకు జెయ్యలా?" అని పుల్లమ్మ బో తెలివిగ, కుశాలుగ అడుగుద్ది. కులాల్లో ఎచ్చు తగ్గుల్ని సెపుతూ మనిసి పైసల్లో కూడా కులం ఉంటది అంటడు రాజారావు. రెడ్డీ ఓటల్, చౌదరి ఓటల్, బాపన ఓటల్ అనున్నట్లు మాదిగ ఓటల్ లేకపోవడానికి కారణం పెద్ద కులాలకు మాత్రమే యాపారం జేసి సంపాయించుకొనే అవకాశాన్ని కుల వెవస్థ కలిగించిందని "ఇక్కడ కులానికొక్క ఓటలుంది సార్.." అంటడు. "మనం కుట్టిన సెప్పులతోనే ఈ పపంచకం మన మాడున కొడతా వుంది", "మా కట్టం ఎవురికి తెలుసుద్ది? ఈ సిల్లకర్రకీ, తప్పెట పుల్లకీ తెల్సుద్ది", "కులమేంది? జాతేంది? ఈ బూమ్మీద రొండే కులాలు. రొండే జాతులు. ఆడా! మగా! దీని మించినయ్యి ఇంగేమీ లెవ్వు", "మా నాయిన నడస్తా వుంటే సీకట్లో సెంద్రవంక కదిలినట్టుండేది. ఆ ఎల్తర్లోనే నాలుగు అచ్చిరాలు నేర్సుకున్నం. అవటాల ముంచి సీకటంటే బయ్యం పొయ్యింది", "అయితే కులముండ్లా! అది సీకటి కంటే సిక్కనైంది. ఇప్పుడు దాన్ని గోసే ఎల్తురు గత్తులు గావాలన్నా"... ఈ కోటేశన్లు అన్నీ సుదాకరు సారు రాసిన 'మల్లె మొగ్గల గొడుగు' బొక్కు లోనియే. ఎంత సక్కంగా రాసిండో? అయ్ సదూతుంటే మన బతుకుల్ని కల్ల ముందు పరిసినట్టే ఉంటది. కడుపులో ఎవురో సెయ్యి బెట్టి కెలికినట్టే ఎడద కలుక్కుమంటది. ఇంగా, ఇట్టాంటియి ఎన్నో పుత్తకాలు ఏసింద్రు. వాటిల్ని గుర్సి సెప్పా లంటే.. ఇట్టాంటి కాయితాలు మరిన్ని గావాల. సుదాకరు గోరి మాటలు గూడా ఇనసొంపుగా వుంటాయంట. మాటే గాదు.. బుద్ధి గూడా బంగారమే అంటరు ఆయన్ను ఎరిగున్నోల్లు. ఎవురికీ అపకారం సెయ్యలేదు. ఒక మాటని కట్టపెట్టలేదు. తన పనేందో! తనేందో! మనుసులంతా ఒకే కులమై బతకాలనీ, అంటరాని బుద్దులు పోవాలని బో కలలుగన్నడు. ఎనకబడ్డ కులంలో బుట్టినందుకు ఎన్ని అవుమానాలు అనబగించిండో..! మడిసికి విలువ ఇచ్చేది సదు ఒక్కటేనని 'ఆత్మకత' అనే కైతలో రాసుకుండు. ఆ పాటమిప్పుడు తొమ్మిదో తరగతి పిల్లోల్లకు బొక్కులో పెట్టింద్రు. ఇంతాజేసి, ఆ అయ్యకు ఏం తొందరయ్యిందో, ఎవురో పిల్సినట్టు అడావుడిగా ఎల్లిపోయిండు. అయినా మన బెమ గానీ, యాడికి బోతల్లే? ఆకాసం అంచు మీన ఆ సివర్న నులకమంచ మీన గూసొని తన సవాసులతో కైత గోస్టి పెట్టి ఉంటడు. మజ్జె మజ్జెలో తన బిడ్డల్ని, బంధుమిత్రులనీ తల్చుకొని కిందికి సూస్తా ఉంటడు. ఇంకా అంబేద్కరయ్య ఆశించిన రాజ్యం కోసం కలలు కంటా ఉండి ఉంటడు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# 'అనంత' సహృదయత

హృదయం, బుద్ధి ఔన్నత్యాలూ, జ్ఞానవివేకాలూ మేళవించిన లేఖలు వాటిని అందుకొనే వ్యక్తుల సంక్షుభిత హృదయాలకు వూరటనిస్తాయి. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ లేఖలు ఆపాతమధురాలు, ఆలోచనామృతాలు. అనంతకృష్ణుల వారు 20వ శతాబ్దం మొదటి దశకం నుంచి నలభై ఏళ్లపాటు మైసూరులో సంస్కృత పండిత ప్రకాండుల మధ్య, కర్ణాటక సంగీత కోవిదుల నడుమా జీవితం గడిపి, సాహిత్య సంగీతాల సంస్కారాల్నీ మాధుర్యాల్నీ రక్తగతం చేసుకొన్నారు. అందువల్లే శర్మగారి సాహిత్య రచనల్లో భావ ఔదాత్యమూ, సంగీత రచనల్లో జీవన పరిమళమూ గుబాళిస్తాయి. రాళ్ళపల్లి వారి విమర్శనా రచనల వైశిష్ట్యం గురించి సాహిత్య ప్రియులకు కొత్తగా చెప్పవలసినదేమీ లేదు. అనంతకృష్ణుల వారి లేఖల్లోని రామణీయకాన్ని, సుకుమార హాస్యాన్ని, జీవన సౌందర్యాన్ని దర్శించే సువర్ణావకాశం పాఠకులకు కలిగినట్లు లేదు. రాళ్ళపల్లి వారు మానవీయ విలువల్ని ఆరాధించటమే కాక సాధ్యమైనంత వరకు ఆచరణలో పెట్టినారు కూడా. తమ గురువైన కట్టమంచి రామలింగారెడ్డి రాసిన 'నవయామిని' కావ్యాన్ని అందుకొని ఆయన మైసూరు నుంచి 15-10-1947న రాసిన లేఖలోని ఈ వాక్యాలు ఆయన ఉదాత్తతకు ఇచ్చిన అపారమైన గౌరవాదరాలు వెల్లడి అవుతాయి. "నాయందు ఎప్పటి వాత్సల్యముతో తాము పంపిన 'నవయామిని' కావ్య కుసుమ మందినది. ధన్యుడను. ఇంతకుముందే 'భారతి'లో దానిని చదివి, ఇన్నాళ్లకు మరల మీ సహజధర్మములలో గొప్పది యగు కవిత్వమునకు వచ్చితిరి గదా యని ఆనందాశ్రువులను విడిచి యుంటిని. నా అనుభవము నొక్కమాటతో చెప్పవచ్చునేని తిక్కన్నగారి భారతేక్షువును తుదముట్ట రసించిన వారికి గూడ– ఈ చిక్కదనము, చక్కదనమును లభించునవి గావు. ఈ మహామహుని గొప్పతనము నందలి యేక దేశము నేననుభవించి ధన్యుడనైనది మీరిచ్చిన సహవాస భాగ్యము వలననే. కావున ఆయనకు మీకును గల ఆధ్యాత్మిక ప్రణయమును నేను గొంత యెఱుగుదును. " 'బిల్హణీయ మందలి విషయము మంచిది కాదు' అనునది సత్యమైన ధీర వాక్యము. మీవంటి పరిణత ప్రజ్ఞులు మాత్రమే చెప్ప గలిగినదిబీ చెప్పవలసినది. ఆ నాయికా నాయకుల నిద్దఱిని పవిత్ర హృదయులనుగా భావించి, భావింప జేసితిరి. నీతి ం ముఖ్యముగా ం కామనీతి ఎంత స్వచ్ఛందముగా నున్న నంత మేల్మిగా భావించుట ఆధునిక కవులలో పలువురికి సహజమైనది. ఇట్టి కాలములో పక్వమైన ధీరత గలవారు తప్ప ఇతరులు ఈ రచనలు చేయలేరు. ఇందుకై నాహార్దమైన సంతోషమును తమకు కానుక పెట్టుచున్నాను." ఉదాత్తమైన మానవీయ విలువల్ని ప్రతిపాదించిన ఓ ప్రఖర విమర్శకునికి మరో ప్రబుద్ధ శిష్య విమర్శకుడు అర్పించిన వినమ్ర నివాళి ఇది. అనంతకృష్ణుల వారిని కొందరు విద్వాంసులు 'అభిరుచి విమర్శకులు' అని అన్నారే కాని వారు జీవితంలోని రాగద్వేషాల్ని, సుఖదుఃఖాల్ని, మిట్టపల్లాల్ని సూక్ష్మంగా పరిశీలించిన, వివేచించిన వివేకవర్ధనులే. కర్ణాటకలోని బళ్ళారి జిల్లా హొస్పేట నివాసి రాజగురు ఏటూరు తోళప్పాచార్యుల వారితో శర్మగారికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు మన కాశ్చర్యాన్ని కలిగిస్తాయి. రాళ్ళపల్లి వారి సాంఘిక, రాజకీయ చింతన ఈ లేఖాంశంలో సుస్పష్టమవుతుంది – "నెహ్రూ కాలంలో నాస్తిక దావానలం అంటుకొన్నదన్నారు. ఆయనకు అధికారం రావడం వల్ల అట్లు జరిగింది. కాని రామలింగారెడ్డి వంటి ప్రతిభావంతులైన నాస్తికులు, స్వార్థపరులు మనదేశంలో అలికిన పంకం అంతా యింతా కాదు. దానికి లోబడిన నా పూర్వ వయస్సులోని చిత్తవృత్తిని తల్చుకుంటే నాకిప్పుడూ ఒళ్ళు జలదరిస్తుంది. సిగ్గుపడుతూ వుంటాను. నెహ్రూ ప్రతిగా రెడ్డి వచ్చివుంటే మన దేశస్థితి యేమైపోయియుండునో ఊహించుటకూ భయంగా వుంది. గాంధీ గారి వాసన కొంతకు కొంతైనా నెహ్రూకు తగిలి కట్టు పరిచిందనుకోవలసియున్నది. "రామరాజ్యము' ఒకటి వాల్మీకి గ్రంథానికి వదలి చూస్తే, రాజకీయాలూ ఎప్పుడూ ఇట్లే సాగుతావు ఒడినవ నిపిస్తుంది. కనుకనే ధర్మము – నీతి వేరుప రిచిరి పెద్దలు. నీతి రాజులది. తాత్కాలి కోపద్రవాలను సామదానాదులతో అణచేది దానిపని అం



తే. మనుష్యుని సామాన్యమైన యోగక్షేమాలను నిర్ణయించి నడిపేది ధర్మం. అది రాజులో, మంత్రులో, సేనాపతులో చేయగలిగిన పని గాదు. ఫలాపేక్ష లేక, భగవత్ప్రీతిగా ప్రజలకు నిర్విరామంగా ధర్మాన్ని బోధించి, మనస్సులను మార్చే పని రాజకీయాదులను తాకని వ్యాసాదుల వంటి వారిది. మనలో మతాలు, స్వయమాచార్యులు మొదలైన సంస్థలందుకై యేర్పడినవి. కాని ఆ సంస్థలన్నీ సంస్థానాలై రాజులకన్న అన్యాయముగా అధర్మముగా ప్రవర్తించి పాడైనవి. ...భగవత్ స్వరూపము వలె ధర్మము గూడ వైయక్తికంగా, సాంఘికంగా దినేదినే మన హృదయంలో పెరిగి ప్రసరించవలసిన తత్త్వమనకు తీరదు. 'ధర్మోధర్మ విదుత్తమః' అని ఆయనకే ఆ బరువంతా మోపి మనం సాధ్యమైనంత ప్రశాంతంగా కాలం గడపవలసి వున్నాము. మన చేత ఏమీ జరగదనే నమ్మకం దినే దినే క్షణే క్షణే పెరుగుతూ వుంది. ఉ ఒడనీయండి." (తిరుపతి 12-10-1969) కాలం గడిచే కొద్దీ శర్మగారికి సమాజంలో, దేశంలో స్వార్థం పెరిగి, చాలామందిలో రాముని సేవ కంటే ఆత్మారాముని సేవే ముఖ్యమై కూర్చుంది, అన్న అభిప్రాయం బలపడుతూ వచ్చింది. సాంఘిక పరిస్థితులు మరింత దుర్భరంగా తోచసాగాయి. అనంతకృష్ణుల వారు సన్మిత్రులు శ్రీమాన్ తోళప్పాచార్యుల వారితో ఈ విషయమే ప్రస్తావించారు – "బైట రాజ్యం, సంఘం రెండూ అవివేక భారంతో వట్టి ద్రవ్యార్థమైన జీవితంలో అల్లకల్లోలంగా వుండే కాలంలో మనమున్నాము. ఎక్కడా త్యాగం కాని, లోక క్షేమ దృష్టి కాని లేక, ఎవరినీ నమ్మి వుండడానికి వీలులేక, యే నిమిషంలో ఏమి మూడుతుందో అని శంకిస్తూ కాలం గడపవలసి వుంది. పురాణ కథలు నిజమైతే మళ్ళీ కృతయుగం పుట్టించడానికి కల్క్యవతారం దిగే దానికి ఇంతకన్నా మంచికాలం వుండదు." (బెంగళూరు 11-10-1974) రాళ్లపల్లి వారి విమర్శ ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్య నాటకాలకే పరిమితం కాలేదు. ఆధునిక రచనలకు పీఠికలు రాసినా, అందుకున్న రచనల గురించి ముచ్చటైన మూడు మాటలు రచయితలకు పంపినా ఆయన చూపు సమకాలీన సాంఘిక పరిస్థితుల వైపు తప్పనిసరిగా మళ్లేది. ముఖ్యంగా పెద్దలతో, పిన్నలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు సమకాలీన సమాజపు పోకడల్ని నిశితంగా పరిశీలించేవారు, తమ అభిప్రాయాల్ని నిర్భయంగా వెల్లడించేవారు. విషమ పరిస్థితులు దాపురించినప్పుడు వాటిని ఎదుర్కోలేక, నిస్సహాయులై దేవుడికి దండం పెట్టి నిట్టూర్చేవారు. రాళ్లపల్లి లేఖల్లో మనకు ఆయన ప్రతిపాదించిన, అనుసరించిన విమర్శనా సూత్రాలు స్పష్టంగా దర్శనమిస్తాయి. ప్రసిద్ధ విమర్శకులైన నాగళ్ళ గురుప్రసాద రావుకి రాసిన లేఖలో రాళ్లపల్లి వారి విమర్శనామార్గం బోధపడుతుంది – "నా విమర్శ లేశములను గూర్చి మీరు గొప్పగా భావించితిరి. కృతజ్ఞుడను. నా దృష్టిలో, నా వ్యవహారములో విమర్శ ఒక శాస్త్రము గాదు. ఆ దృష్టితో నా విమర్శలు నేనెప్పు డును సాగింపలేదు. నాకు తోచినది అభిమాన – సంప్రదాయములకు పూర్తిగా లొంగక స్పష్టముగా వినతితో చెప్పవలెనని నా ప్రయత్నము. ఉర్భటడ ఛిటజ్టీజీ ఛిజీటర్ఝ జీట ్ౖస? ్ర్తౌఛజీచిజట్చజిడ అని ఒక తత్వదర్శి అన్నాడని విన్నాను. నా విషయమున అది సరియని యంగీకరిస్తాను. ఇందు ప్రాత-క్రొత్త యను – రాగవిరా గములు ఒడవు. ఉండినను దుర్బలములుగా ఉండునంతే. "విమర్శకత్వము గూడ కవిత్వము వంటిది. ప్రాత ్కొత్త రీతుల పులుముడులు నేటి కవిత్వములో ఎంత కలవో విమర్శలందును అంతకు తక్కువ లేవు. కనుక భవభూతి వాక్యమును మరిచిపోని మీ వంటివారికి 'మన మెక్కడకు పోవుచున్నాము?' అను నిర్విణ్ణపు ప్రశ్న రానక్కరలేదు. 'నేనెక్కడ పోవుచున్నా'నని ప్రశ్నించుకొన్నచో చాలును. అది మన సద్గతిని సాగించును. సాహిత్య వీధు లందును 'యశసేఽర్థకృతే' అను ఫలదృష్టియే నాటికి నేటికి పలువురిని నడపించు రథము. అది సహజము. సాధ్యమైనచో మనలను మనము వేరుత్రోవల సాగించుకోవచ్చును."రాళ్లపల్లి వారు చెప్పినట్లు రచయితలు చాలామంది పేరు ప్రసిద్ధుల కోసమో ఆర్థిక లాభం కోసమో రచనా వ్యాసంగం చేసిన, చేస్తున్న మాట నిజమే. నేటి రచయితలు, విమర్శకులు చాలా మంది నుదుటిపై నానారకాల లేబిల్లను తగిలించుకొని రచనా వ్యాసంగం చేస్తున్నా, నిమగ్నత, నిబిడతలు కనపడుతున్నా నిబద్ధత మాత్రం వాళ్ల రచనల్లో హుళక్కి. ప్రభుత్వానికీ వ్యవస్థకూ విరుద్ధంగా పోరాడుతున్నామని ఘోషిస్తూ వాదాల డాళ్లను అడ్డం పెట్టుకొని అకాడమీల అవార్డుల్ని, ప్రభుత్వ మిచ్చే జీవనసాఫల్య పురస్కారాల్ని మూటకట్టుకోవడం చూస్తూనే వున్నాం. అనంతకృష్ణుల వారు తమ అభిప్రాయాలు ప్రకటించేటప్పుడు చాలా వరకు నిక్కచ్చిగానే, నిజాన్నే వెలువరిస్తారు. ఏ కొన్ని సందర్భాల్లోనో ధ్వనిని వూతకర్రగా తీసుకుంటారు. అక్కడ కూడా సత్యం దాగకుండా ఆకుచాటు పిందెలా తొంగి చూస్తూ వుంటుంది. ప్రసిద్ధ శతావధాని సి.వి. సుబ్బన్న గారికి రాసిన ఈ వుత్తరం శర్మగారి ఋజుమార్గాని సాక్షి – "అవధాన విద్య అనేకులకు ఆకర్షకమైన వినోదమే. అందులో అడుగుపెట్టిన తర్వాత పైకెత్తుటకు గజప్రయత్నమే కావలయును. జనులు ఎంతో విశ్వాసము తోనే అట్లు ఎత్తనీయరు. ఇది యెఱిగియే మీకు నేను తీవ్రముగా వ్రాయుట. భావ మందు, అర్థములందు, శబ్దము లందును పునరాలోచన కవకాశమియ్యక పని పూర్తి చేయించు వాడుక కవికి ఆశుకవితావధాన వ్యాసంగపు ఫలమై పరిణమించును. తిరుపతి వేంకటేశ్వరుల వంటి ప్రతిభావంతులగు పండితులు గూడ దీనికి తప్పలేదు గదా, అనగా మీ ప్రతిభ తక్కువ యినదని కాదు. కవితాకళ ఆ చౌక రకపు వినోదములతో పర్యవసింపరాదని నా యాశ."(తిరుపతి : 25-1-1962) శర్మగారు సుసంస్కృతులూ, సుకుమార స్వభావులూనూ. పెద్దల పట్ల గౌరవం, పిన్నల పట్ల స్నేహ సౌహార్ద భావం గల మధుర స్వభావులు. తుమ్మల సీతారామ మూర్తి చౌదరి కావ్యం 'ఆత్మార్పణము' అందుకొని వారికి రాసిన లేఖలోని కొన్ని వాక్యాలు – "ఎందఱో, ఎన్ని విధములనో దాని నిది వఱకు వ్రాసిరి. మీరిప్పుడా కథకు చక్కని మెఱుగు లిచ్చితిరి. మీకు సంస్కృతాంధ్రముల యందు ధారాళమైన శైలి కలదు, మీ గ్రంథమును జదువునప్పుడేదో యొక ప్రాతకాలపు ప్రబంధమును చదువుచున్నట్లు భావము కలుగును. తొడకు లేని శుద్ధమైన శైలిగల మీరు ఇక మీద నాంధ్రసాహిత్యమునకు నెంతయో పరిపోషమునీయగలరు." (మైసూరు 15-7-1929) ప్రతిభను పురస్కరించే సహృదయత రాళ్లపల్లి వ్యక్తిత్వానికి పుట్టుసొమ్మేకాని పెట్టుసొమ్ము కాదని పై మాటలు చెప్తాయి. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి ఆహ్వానం మేరకు టీటీడీ సాహిత్య సమావేశంలో పాల్గొనేందుకు తనకు సెలవు లేదనీ, సెలవుల్లో అయితే సంతోషంగా రాగలననీ చెప్తూ రాళ్లపల్లి వారు రాసిన ఈ మాటలు వారి వ్యక్తిత్వ గరిమను చాటుతాయి. – "నేనెవరికీ పూజారిగా ఇది వరకూ బ్రదుకలేదు. ఇప్పుడా ఆగమాన్ని నేర్చుకోలేను." (మైసూరు. 16-3-1949) శర్మగారి రాతల్లో గుణదోషాల చర్చ సంయమన దృష్టితో దర్శనమిస్తుంది. వారు ముఖ్యంగా విమర్శకులు. వారు రాసిన కవిత్వం తక్కువే అయినా, అందులో భావరామణీయకం, అక్షరరమ్యత ఎక్కువే. ఆయన గద్యంలో పలుచోట్ల పద్యపరిమళం, సౌకుమార్యం మనస్సుకు ఇంపు కలిగిస్తాయి. మిత్రులైన కుంటిమద్ది శేషశర్మకు 'గాథాసప్తశతీ సారం' ప్రతి పంపుతూ రాళ్లపల్లి వారు తిరుపతి నుంచి 6-4-1964న రాసిన లేఖలోని ఈ వాక్యాలు చూడండి – "ఈ దినము నా 'సప్తశతి' ప్రతి యొకటి మీకు పంపినాను. ఈ గజగర్భము ఇంత కాలానికి ఈ శశ ప్రసవమును సాధించినది," అని రాస్తారు. ఏనుగు 22 నెలల పాటు గర్భం ధరించిన తర్వాత ప్రసవిస్తుందట. ఏనుగు కడుపున ఏనుగే పుట్టాలి కదా. శర్మగారు 'సంపూర్ణ శాలివాహన గాథాసప్తశతి సారము' ముగించేందుకు సుమారు నలభై ఏళ్ల సుదీర్ఘ కాలం పట్టింది. మరి ఆ రచన గున్న ఏనుగు కావాలి కదా? కాని రాళ్లపల్లివారు సృష్టించింది సుకుమారమైన, సుందరశోభితమైన కుందేలును. 'వాక్యమ్ రసాత్మకమ్ కావ్యమ్' అంటే ఇదేనేమో! రాళ్లపల్లి వారు ఏదైనా ఓ విషయం గురించి తనకు తగిన సాక్ష్యాధారాలు పుష్కలంగా లభించినప్పుడే అభిప్రాయాల్ని ఖరాఖండిగా వ్యక్తం చేస్తారు. లేకపోతే 'నాకు తెలిసినంత వరకు' 'నామటుకు తోచినట్లు' అని అంటూ తటస్థంగా వుండిపోతారు. అంతేకాని హద్దు మీరిన స్వభాషాభిమానాన్ని కాని, అభిప్రాయాన్ని కాని ప్రకటించరు. డా. కోవెల సంపత్కుమారాచార్యగారి 'తెలుగు ఛందోరీతులు' గ్రంథంపై తమ అభిప్రాయం కోవెల వారికి తెలుపుతూ, విమర్శకులు కవుల దేశకాల పరిస్థితుల గురించి లోతైన అధ్యయనం చెయ్యకుండా వూహించి తమ అభిమతం తెలుపడం సమంజసం కాదంటూ ఇలా రాస్తారు – "తెలుగు కవి పద్మడును, కన్నడ కవి పద్మడును ఒకడే యను కొనుట (పుట-42) నాకు వట్టి నిరాధారాభిమానముగా తోచుచున్నది. ఆ యభిప్రాయము మన మెంత మరచిన నంతమేలు." రాళ్లపల్లి వారి లేఖల్లో కనపడే భావసౌ జన్యం, భాషా సౌకుమార్యాల మణికాంచన సంయోగం పాఠకుల్ని మురిపిస్తుంది. ఆత్మీయ మిత్రులైన కలుగోడు అశ్వత్థరావుగారు తమ రచనలకు పీఠిక రాయమని పదేపదే బలవంత పెట్టినప్పుడు శర్మగారు ఓ లేఖలో సున్నితంగా మందలిస్తారు. ముద్దుపలుకు ముక్కు తిమ్మన్న మధుర ప్రబంధం 'పారిజాతాపహరణము'లోని పంక్తులు జ్ఞప్తిక తెచ్చుకొని "మెత్తని కినుక తోడ గౌరవ మెనసెడి వాక్యమ్ములతో" శర్మగారిలా రాశారు– "పీఠికలు – అభిప్రాయాలు ప్రకటించుట యందు మీకును నాకును ఐకమత్యము కుదరదేమో! మీ వంటి స్వతంత్రులు, పారమార్థిక చింత గలవారును దానికి లొంగవలసిన పనిలేదు. ఇది మరుగు లేక పలుమారు చెప్పినాను. కాని మీ మనస్సును మార్చలేక పోయినాను." (తిరుపతి, 3-11-67) రాళ్లపల్లి వారి మాటల్లో మాధుర్యం వుంది, మృదుత్వం వుంది. అప్పుడప్పుడు అక్కడక్కడా మెరుపు తీగలా మెరిసే ధ్వని కూడా వుంది. సహృదయత, స్నేహశీలత, వాత్సల్యం, సద్విమర్శ ఆయన మాటల్లో, రాతల్లో సంగమించి వారి లేఖలు చదువరులకు మనోల్లాసం, మనోవికాసం కలిగిస్తాయి. వారి వ్యక్తిత్వం, కృతిత్వాలను మనోజ్ఞంగా చెప్పాలంటే సి. నారాయణ రెడ్డి గారి వశ్యవాక్కు కంటే నాకు మరొకరి మాటలు స్ఫురించవు:"మతము వైష్ణవముబీ అభిమతము సుందర శివము పలుకులో మార్దవముబీ తలపులో ఆర్జవము ఆర్ద్రతకు అతని నయనాంచలమ్ములకు ముడి ఔచితికి అతని మత్యంతరాళమ్ము ఒడి."

## కంటే సురేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశంలోకి భారీ చేరికలు

## రాష్ట్ర అభివృద్ధి కోసం సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి: జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 22,:ప్రజాపాలన ప్రతినిధి:గండేపల్లి మండలం జెడ్ రాగంపేటలో వైసిపి నాయకుడు కంటే సురేంద్ర, కందుల విశ్వేశ్వర కొండలరావు, కందుల కొండలరావు చౌదరి, కురుకూరి రాంబాబు, ఉండవల్లి వర ప్రసాద్, దేవరపల్లి వెంకటేష్, యువనేత కంటే నిఖిల్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో ముందుగా కందుల బాబ్జి ఇంటి వద్ద నుండి వందలాదిమంది టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో తీన్మార్ తో భారీ బాణాసంచా కాల్పులతో ర్యాలీగా కంటే సురేంద్ర ఇంటికి అక్కడ వీరంతా టిడిపిలో చేరడంతో వారికి నెహ్రూ పార్టీ కండువాలతో సాగర స్వాగతం పలికారు. అనంతరం నెహ్రూను గజమాలతో ఘనంగా రాబోయేది తెదేపా జనసేన ప్రభుత్వమేనని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. వైసీపీ అమానుష పాలన అంతం కావాలంటే అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన నెహ్రూ వ్యాఖ్యానించారు. పాత కొత్త కలయికతో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకుని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే సూపర్ సిక్స్ పథకాలతో ఈ రాష్ట్ర ప్రజలందరికీ బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అభివృద్ధి సంక్షేమం సమానంగా అందించే ఏకైక వ్యక్తి చంద్రబాబు అని అదే విధంగా ఈ నియోజకవర్గానికి యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు సాగునీరు, భావితరాల బంగారు భవిష్యత్తుకు ఉన్నత విద్యా ప్రమాణాలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించడానికి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించడానికి ప్రణాళికలు రూపొందించుకున్నానని ఇవన్నీ జరగాలంటే రేపు రాబోయే ఎన్నికల్లో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కందుల బాబ్జి, ఉండవల్లి వర ప్రసాద్, యర్రంశెట్టి బాబ్జి, దాపర్తి సీతారామయ్య, కంటిపూడి సత్యనారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, పెనుమర్తి భాస్కరరావు, ఐవీ రాంబాబు, తంగెళ్ల అప్పారావు, నక్క కృష్ణ, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.పామర్తి శ్రీనివాస్,లి తోట కొండయ్య, బావిశెట్టి రాముడు,రేలంగి అర్జునరావు, జోళ్ళ అర్జునరావు,తోరాటి నాగేశ్వరరావు,ఇనపకోళ్ల తరుణ్, పామర్ధి రామకృష్ణ, దొంగ బుజ్జియ్య, కొలుకోటి పెద్ద, భావన సాయి, కోలా చిన్న, తోట సీతయ్య, దండా సురేష్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. గ్రామంలో, మండలంలో తెదేపా అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో సత్యానందరావు విజయానికి తమవంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు వ్యాఖ్యానించారు.

## అంగన్వాడి వర్కర్స్ పై రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి.. డివైఎఫ్ఐ



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని గత 42 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా వారిపై నిర్బంధాలు విధించి అక్రమ అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని అలా చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందిఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించకుండా వ్యవహరిస్తున్నటువంటి తీరు సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంగన్వాడి వర్కర్స్ కోటి సంతకాలతో ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వాలని చలో విజయవాడకు బయలుదేరినటువంటి అంగన్వాడీ కార్యకర్తలను యూనియన్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం దారుణమైనటువంటి విషయమని దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోలేదు పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా గడిచిన నాలుగు సంవత్సరాలలో అమలు చేయలేదన్నారు న్యాయమైన హక్కుల కోసం గత 42 రోజులుగా అంగన్వాడీలు సమ్మె శాంతియుతంగా చేస్తుంటే ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఎవ్వరు కూడా స్పందించకుండా వారిపై ఎస్మో చట్టాన్ని ఉపయోగించి ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం భయాందోళనలకు గురి చేయడం దారుణం అన్నారు, ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్, పట్టణ నాయకులు బాల గురవయ్య, ఓబుల్ రెడ్డి, సురేంద్ర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య బాలరాముడు ప్రతిష్ట సందర్భంగా గ్రామోత్సవం





కారంపూడి... జనవరి22...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని షిరిడి సాయి సత్యసాయి మందిర పర్యవేక్షణలో సోమవారం అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ట సందర్భంగా శ్రీరాముల వారి చిత్రపటాన్ని గ్రామోత్సవం నిర్వహించిన ఆలయ కమిటీ. గాంధీ బొమ్మ సెంటర్ లో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద వాణి నగర్ వారి సారాధ్యంలో అయోధ్య బాలరాముడి ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పులిహార పానకం భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాముల వారి భక్తులు భక్తజనులు ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను మహేష్ శ్రావణి లను ఆశీర్వదించిన ఆర్సీఎం చర్చి ఫాదర్స్



మైదుకూరు మండలం ప్రజా పాలన ప్రతినిది: కడప జిల్లా మైదుకూరు మండలంలోని కరుణగిరి పుణ్యక్షేత్రమునందు కలసపాడు మాస్టర్ కి రిపోర్టర్ బళ్లారపు బాల గురయ్యా.తమ ప్రథమ పుత్రిక శ్రావణి.వివాహము ఘనముగా జరిగినది. ఈ వివాహామునకు కరుణగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ గువ్వల మనోహర్ బి కోడూర్ విచారణ గురువులు ఫాదర్ అరుణ్ కుమార్ బద్వేల్ విచారణ గురువులు ఫాదర్ విజయరావ్ మైదుకూరు విచారణ గురువులు ఫాదర్ ఆశీర్వాదం ఫాదర్ జోసఫ్ పోరుమామిళ్ల సహాయక గురువులు ఫాదర్ రాజేంద్ర ఫాదర్ రవి ఫాదర్ సుధాకర్ పాల్గొని నూతన వధూవరుల కోసం ప్రత్యేక దివ్యబలి పూజలు సమర్పించారు వారి కోసమే ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది ఈ వివాహ వేడుకల్లో మాస్టర్ కి టీవీ ఛానల్ రిపోర్టర్స్ బళ్లారపు బాల గురయ్యా బద్వేల్ డివిజన్ రిపోర్టర్ వరికుంట్ల పుల్లయ్య మైదుకూరు డివిజన్ రిపోర్టర్ రమేష్ బి కోడూరు మండల రిపోర్టర్ ఎం చిన్నయ్య మరియు తర్ఫీదు పొందిన ఉపదేశులు.జంపంగి.ప్రసాద్ .రాజు .మేక ఆరోగ్యం సగిలి.విలియం.బంధుమిత్రులు స్నేహితులు ఆ గ్రామ పెద్దలు ప్రజలు యువకులుపాల్గొని వధూవరును ఆశీర్వదించడం జరిగినది

# రామనామం బలమైనది..రక్షించేది

భీమవరం, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి) : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో దేశంలో కోట్లాది మంది ప్రజలు రామనామం జపిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో స్థానిక అడ్డ వంతెన వద్ద భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముందుగా శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధనను ప్రారంభించి మాట్లాడారు. నేడు దేశమంతటా కోట్లాదిమంది ప్రజలు రామనామం జపిస్తూ పునీతు లవుతున్నారని అన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం, రాముడి విగ్రహప్రతిష్ట ఎప్పుడా అని ఎదురుచూస్తున్న దేశ ప్రజల మనోభావాలను గౌరవించి అయోధ్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అత్యంత



ప్రతిష్టాత్మకంగా రామ మందిరం నిర్మించుకోవడం, బాలరాముని విగ్రహ ప్రతిష్ట జరుపు కోవడంతో దేశంలోని కోట్లాదిమంది ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని అన్నారు. రామనామ జపం ఎంతో బలమైనదని ప్రజలను రక్షించేదని, ప్రజలంతా ఐక మత్యంతో ఉండేలా ఆశీస్సులు ఇచ్చేదని అన్నారు. క్షత్రియ యూత్ ఇటువంటి పుణ్య కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. అన్ని యుగాలలో కూడా రాముడు ఆదర్శంగా ఉన్నారని రాముడు చూపిన బాటలోనే ప్రతి హిందువు నడుచుకుంటూ కుల, మత, ప్రాంతాలకు, ఆచారాలకు అతీతంగా అందరితో ఐక్యమత్యంతో ముందుకు సాగుతున్న సమాజాన్ని నిర్మించు కోవడం జరిగిందన్నారు. రాముడు పితృ వాక్య పాలకుడు, ఏకపత్నివ్రతుడుగా సనాతన ధర్మాన్ని సమాజానికి ఆదర్శంగా చూపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ నాయకులతో పాటు ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, గాదిరాజు సుబ్రహ్మణ్య రాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ వర్మ, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, గొట్టుము క్కల పద్మ రాజు,ఏ ఎస్ రాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కొప్పర్తి వీర రాఘవులు, కొట్టి కుటుంబరావు, కైలా పాండురంగా రావు, కొల్లి ప్రసాద్, చెల్లబోయిన సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలి



కడప ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగి ఉండాలని ఆల్ తెలుగు ప్రజా పార్టీ కడప నంద్యాల పరిశీలకులు ముళ్లపాటి పిచ్చయ్య సోమవారం విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన 324 అధికరణ ప్రకారం 1950 సంవత్సరంలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడని అన్నారు ఓటును ప్రతి ఒక్కరూ వజ్రాయుధముగా ఉపయోగించాలని తమ నచ్చిన వారిని ఎన్నుకొనే అర్హత ఓటు హక్కు ద్వారా ఉందని అన్నారు ఓటు హక్కు ద్వారా దేశాన్ని నడిపించగల అభ్యర్థులను ఎన్నుకునే బాధ్యత మన పైన ఉందని ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని స్వేచ్ఛగా స్వతంత్రంగా తమకు నచ్చిన వారిని ఎన్నుకొనే బాధ్యత మన పైన ఉందని అన్నారు ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఓటు విలువ తెలుసుకొని ఓటును నమోదు చేయించుకోవాలని అన్నారు కానీ ఇప్పటికే కొంతమంది రెండు చోట్ల దొంగ ఓట్లు వేయించే ప్రమాదం ఉందని దాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్క వ్యక్తి 18 సంవత్సరాల నుండి వారు తప్పకుండా ఓటు నమోదు చేయించుకోవాలని అన్నారు అందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వ్యక్తి ఒకే ఓటు కలిగి ఉండే విధంగా చర్యలు చేపట్టి చర్యలు చేపట్టి భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల వారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును పొందే విధంగా చర్యలు చేపట్టాలని తద్వారా మనకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే వీలు ఉంటుందని అన్నారు ఒక వ్యక్తి రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండిన యెడల అతనిపై చర్యలు తీసుకొని ఒకే వ్యక్తి ఒకే ఓటు అనే నినాదం ప్రజల్లోకి తీసుకోవటకు ప్రజలు సహకరించాలని కోరారు వజ్రాయుధం లాంటి ఓటు హక్కును రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క వ్యక్తి కలిగి ఉండి స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అనుభవం తెచ్చుకోవాలని కోరారు ఇప్పటికే రాష్ట్రంలో రెండు చోట్ల ఓట్లు ఉండిన వారిని గుర్తించాలని ఎవరైనా తప్పు చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఓటు విలువ తెలుసుకోవాలని ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఓటర్లను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted frominc ome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును

| సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును మీ డిపాజిట్ లభించే వడ్డీ | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# ఉత్తరాంధ్ర ఎవరికి...

విశాఖపట్టణం, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావాలంటే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో మెజార్టీ స్థానాలను కైవశం చేసుకోవడం ఎంత ముఖ్యమో.. ఉత్తరాంధ్రలో ఆధిపత్యం చెలాయించడం కూడా అంతే ముఖ్యం. ఇక్కడ మెజార్టీ స్థానాలను దక్కించుకుంటే అధికారం వైపు అంత సులభంగా అడుగులు వేయవచ్చు. గత ఎన్నికల ఫలితాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2019 ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్‌సీపీ గాలి వీయడంతో మెజార్టీ స్థానాలను దక్కించుకుని విజయాన్ని చేజిక్కించుకుంది. వచ్చే ఎన్నికల్లో కూడా ఉత్తరాంధ్రలో సత్తా చాటాలని ప్రధాన పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. విజయమే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అధికార వైసీపీ సంక్షేమ పథకాలను అజెండాగా తీసుకుని ఎన్నికలకు వెళ?తుండగా, ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రంగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం ప్రజల్లోకి వెళుతోంది. ఉత్తరాంధ్రలో మొత్తంగా 34 స్థానాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైసీపీ ఇక్కడ అత్యధిక స్థానాలను దక్కించుకుని అధికార పీఠాన్ని కైవశం చేసుకుంది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన రెండు ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ఉత్తరాంధ్రలో ఎక్కువ స్థానాలు గెలిచిన పార్టీలు అధికారాన్ని దక్కించుకుంటున్నాయి. 2014 ఎన్నికల్లో ఉత్తరాంధ్రలోని 34 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ 26 స్థానాల్లో విజయం సాధించగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అంటే, దాదాపు మూడు వంతులకుపైగా స్థానాలను టీడీపీ గెల్చుకుని అధికాకారాన్ని దక్కించుకుంది. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ హవా నడిచింది. 34 స్థానాలకుగాను 28 స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించగా, ఆరు స్థానాలకు మాత్రమే తెలుగుదేశం పరిమితమై అధికారాన్ని కోల్పోయింది. 2014 ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం, ఆముదాలవలస, ఎచ్చెర్ల, నరసన్నపేట అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. రాజాం, పాలకొండ స్థానాల్లో వైసీపీ విజయం దక్కించుకుంది. 2019 ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. అదే రెండు స్థానాలకు తెలుగుదేశం పార్టీ పరిమితమైంది. టెక్కలిలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇచ్చాపురంలో బెందాళం అశోక్ విజయం సాధించగా, మిగిలిన స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో విజయనగరం జిల్లాలోని తొమ్మిది స్థానాల్లో ఆరు తెలుగుదేశం పార్టీ, మూడింటిని వైసీపీ దక్కించుకున్నాయి. కురుపాం, సాలూరు, బొబ్బిలి స్థానాల్లో వైసీపీ విజయం సాధించగా, చీపురుపల్లి, పార్వతీపురం, గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం, శృంగవరపుకోట స్థానాల్లో టీడీపీ విజయం సాధించింది. 2019 ఎన్నికల్లో మొత్తం తొమ్మిది స్థానాలను వైసీపీ దక్కించుకుంది. విశాఖపట్నం జిల్లాలోని 15 అసెంబ్లీ స్థానాల్లో 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ(మిత్రపక్షం బీజేపీతో కలిపి) 12 స్థానాలను దక్కించుకుంది. వైసీపీ మూడు స్థానాలకు పరిమితమైంది. 2019 ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకున్న వైసీపీ విశాఖ నగర పరిధిలోని తూర్పు, దక్షిణం, పశ్చిమ, ఉత్తర నియోజకవర్గాలు మినహా మిగిలిన చోట్ల ఓటమిపాలైంది. నగర పరిధిలోని నాలుగు స్థానాలను మాత్రమే టీడీపీ దక్కించుకోగా, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతంలోని సీట్లన్నింటినీలోనూ వైసీపీ అభ్యర్థులు విజయం సాధించడం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకు న్నారు. ఉత్తరాంధ్ర సెంటిమెంట్‌ను కొనసాగించే ఉద్దేశంలో ప్రధాన పార్టీలు మెజార్టీ స్థానాలు దక్కించుకోవడంపై దృష్టి సారించాయి. విజయమే లక్ష్యంగా వ్యూహ, ప్రతివ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. ఇప్పటికే అధికార వైసీపీ అభ్యర్థులు ఎంపికపై దృష్టి సారించింది. మార్పులు, చేర్పులు చేస్తోంది. గడిచిన రెండు ఎన్నికల్లో రాజాం ఎమ్మెల్యేగా విజయం సాధించిన కంబాల జోగులకు స్థానం చలనం కలిగించిన వైసీపీ కొత్త వ్యక్తికి ఇక్కడ అవకాశం కల్పించింది. అలాగే, మరో రెండు నియోజకవర్గాల్లోనూ మార్పులు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. టీడీపీ కూడా ఆర్థిక, అంగబలం ఉన్న నేతలను బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తోంది. విజయనగరం, విశాఖ జిల్లాలోనూ ఇరు పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. జనసేన పార్టీతో పొత్తు ఉన్నందున ఉమ్మడి విశాఖ జిల్లాలోని రెండు, మూడు స్థానాలను కేటాయించే అవకాశం ఉంది. బీజేపీ కూడా కలిసి వస్తే వారికి రెండు అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానాన్ని టీడీపీ ఆఫర్ చేయవచ్చని చెబుతున్నారు. ఏది ఏమైనా ఉత్తరాంధ్రపై ప్రధాన పార్టీలు ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు సాగుతున్నాయి.

## జల జీవన్ మిషన్ పనులను ప్రారంభించిన మొండి తోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని గ్రామంలో రూ. 29 లక్షల వ్యయంతో ఎస్సీ కాలనీలో రూ. 55. 80 లక్షల వ్యయంతోన్యూ పో పూరు లో రూ. 47. 10 లక్షల వ్యయంతోపైప్ లైన్ ఏర్పాటు మరియు వాటర్ రిజర్వాయర్ లో నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తిచేయా లని ఆదేశించారునియోజకవర్గంలో జలజీవన్ మిష న్ ద్వారా పైపులైన్లు ఏర్పాటు పనులు వేగవంతంగా సాగుతున్నాయి.. త్వరలోనే నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అ ధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, త దితరులు పాల్గొన్నారు

# కింజరపు కోటలో పాగా సాధ్యమేనా

శ్రీకాకుళం, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో అందరూ చూపు టెక్కలి నియోజకవర్గం పైనే ఉంది. ఈ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చం నాయుడు ఓటమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పటినుండే పావులు కదుపు తున్నారు. దీంతో ఇప్పుడు నియోజకవర్గంపై మరోసారి అందరి చూపు మళ్లింది. వైసీపీ అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ కు అ పార్టీ టికెట్ కేటాయించింది, సమన్వయకర్తగా ప్రకటించడంతో, వీరిద్దరి మధ్య పోటీ రేపటి ఎన్నికల్లో జరగనుంది. గతంలో ఒకసారి దువ్వాడ పోటీ చేసి ఓటమి చవి చూశారు. ఎంతో బలమైన నియోజకవర్గంగా తెలుగుదేశం పార్టీకి అండగా ఈ సెగ్మెంట్ ఉంది. ఈసారి ఎలాగైనా సరే కింజరాపు కోటను బద్దలు కొట్టాలని వైసీపీ కలలుగంటోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 18 నెలల క్రితమే దువ్వాడను మీ చేతిలో పెడుతున్నట్టు ఆనాటి బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఒక రకంగా చెప్పాలంటే రాష్ట్రంలో ప్రకటించిన మొట్టమొదటి నియోజకవర్గం టెక్కలి కావడం విశేషం. తర్వాత దువ్వాడ కుటుంబంలో ఎన్నో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నా, చివరకు దువ్వాడ శ్రీనుకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు వస్తున్నాయి. సహజంగా దురుసు స్వభావంతో అచ్చం నాయుడు పై విమర్శలను ఎక్కువ పెట్టడం దువ్వాడకు కష్టమైన పని కాదు. ఒంటికాలుపై లేచిన ఎన్నో సందర్భాలు ఉన్నాయి. అచ్చన్నపై ఘాటైన విమర్శలు చేసినా ముఖ్యమంత్రి దృష్టిలో చాలా సార్లు దువ్వాడ పడ్డారు. గత ఎన్నికల్లో దువ్వాడను పార్లమెంట్ కి పోటీ చేయించి, పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ ను చెక్ పెట్టాలని ప్రయత్నించారు. కాని ఆ ఎన్నికల్లో దువ్వాడ స్వల్ప తేడాతో ఓటమి చవి చూశారు. ఫలితంగా శ్రీనుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ప్రోత్సహించారు. అప్పటినుండి నియోజకవర్గంలో పట్టు సాధించే ప్రయత్నంలో అనేక ఎత్తు పల్లాలు ఎక్కారు. మూలపేట పోర్టు నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తూ, ముఖ్యమంత్రికి అంతరంగికుడిగా వ్యవహరిస్తున్నారు. సహజంగా ఈ నియోజకవర్గం విభజనలో ఏర్పడింది. కళింగ సామాజిక వర్గంతో పాటు మిగిలిన సామాజిక వర్గాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అచ్చెం నాయుడు కుటుంబానికి గతం నుండి అనేక గ్రామాలు మద్దతు పలుకుతూ ఓటింగ్ సరళిని పెంచుకునే వెసులుబాటు కొన్ని గ్రామాలు ఆ కుటుంబానికి పాకెట్స్ గా ఉన్నాయి. అయితే ఇప్పుడు దువ్వాడ దానిపై దృష్టి సారిస్తే తప్ప ఆయనకి విజయ అవకాశాలు తక్కువ .నియోజవర్గంలో నాలుగు స్తంభాలాట వైసీపీ పార్టీలో ఎప్పటినుండో ఉంది. పవర్ సెంటర్లుగా మాజీ కేంద్రమంత్రి కృపారాణి, పేరాడతిలక్, చింతాడ గణపతి ఉన్నారు. దువ్వాడ పై వీరెవరు సాఫ్ట్ కార్నర్ లో లేరు. వైసిపి అధిష్టానం కూడా కృపారాణీ నీ పెడచెవిన పెట్టింది. రాజ్యసభ సీటు తనకు వస్తుందని ఆశతో కృపరాణి ఎంతగానో చూశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆమె ఆశలపై నీళు చల్లారు. ఇక చింతాడ గణపతి గౌరవప్రదమైన పోర్టు పోలియేలు కల్పించలేదు. ఈ ఎన్నికల్లో వీరందరూ దువ్వాడ కు సహకరిస్తారా లేదా అనేది కూడా అనుమానమే... మొన్నటివరకు పీకల్లోతు కుటుంబ వివాదాల్లో ఉన్న దువ్వాడకు అన్ని సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ ఆ పదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. రేపటి ఎన్నికల్లో ఆయన గెలిస్తే తప్ప మరో దారి కనిపించడం లేదు. సింహం బోనులో చెయ్యిపెట్టి ఆహారం తీసుకోవడం ఎంత కష్టమో, కింజరాపుకోటలో పాగా వేయడం ఆషామాషీ విషయం కాదు. ఎన్నోసార్లు పరీక్షించి నిరుత్సాహం మూట కొట్టుకున్న దువ్వాడకు మరోసారి అవకాశం లభించింది.

# వైసీపీకి వరుస షాక్ లు



కాకినాడ, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీ కి షాకుల మీదు షాకులు తగులుతున్నాయి. నేతలు వరుసబెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ గుడ్ బై చెబుతున్నారు. తెలుగుదేశం, జనసేన కండువాలు కప్పుకుం టున్నారు. ఎప్పుడు ఎవరు వైసీపీకి ఝలక్ ఇస్తారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇవాళ వైసీపీలో ఉన్న నాయకులు...రేపు ఉంటారో లేదో తెలియడం లేదు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలుపొందిన కీలక నేతలంతా ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో రీజినల్ కో-అర్డినేటర్లు నచ్చజెబుతున్నా పట్టించుకోవడం లేదు. కొందరికి సీఎంవో నుంచి పిలుపు వచ్చినా వెళ్లడం లేదు. కొందరు ముఖ్యమంత్రి జగన్ తో మాట్లాడిన తర్వాత కూడా పార్టీకి బై బై చెప్పేస్తున్నారు. మొన్న మాజీ మంత్రి పార్థసారథి, నిన్న మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, తాజాగా శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ వ్యవస్థాపకుడు వాసంశెట్టి సుభాష్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి షాకిచ్చారు. పార్టీకి రాం రాం చెబుతున్నట్లు సుభాష్ ప్రకటించారు. తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. అమలాపురానికి చెందిన వైసీపీ యువజన నేత, శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ వ్యవస్థాపకుడు వాసంశెట్టి సుభాష్ వైసీపీ రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు. శనివారం 5వేల మంది అనుచరులతో ర్యాలీగా వెళ్లి తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్టు వెల్లడించారు. జిల్లాలో మంత్రి విశ్వరూప్, మరికొంత మంది సొంత పార్టీ నేతలు అనేక ఇబ్బందులు పెట్టారని వాసంశెట్టి సుభాష్ వాపోయారు. ఇబ్బందుల పాల్జేసిన వారికి అసెంబ్లీ టికెట్ ఇవ్వొద్దని చెప్పినా...వైసీపీ హైకమాండ్ పట్టించుకోలేదన్నారు. జిల్లా పేరు మార్పుపై జరిగిన అల్లర్ల కేసులోనూ...తమ సామాజిక వర్గాన్ని ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరినా...హైకమాండ్ పట్టించుకోలేదన్నారు. తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి, చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా పార్టీ నాయకత్వంపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎమ్మెల్యే ఎలిజా ఇప్పటికే పార్టీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ అధిష్ఠానం మోసం చేసిందని, వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తాజాగా తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి తిరుగుబావుట ఎగురవేశారు. ఓ ఎంపీ చెప్పిన మాట విని...తనకు సీటు లేకుండా చేశారని మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని, రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. మరోవైపు రెండోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యూహాలు రూపొందిస్తున్నారు. నాలుగు జాబితాలను రిలీజ్ చేశారు. సర్వేల్లో రిపోర్టులు అనుకూలంగా లేకపోతే...ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. గెలిచే వారికే టికెట్ అని చెప్పేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్ల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. ప్రత్యర్థులు ఎత్తులు చిత్తయ్యేలా...కూటమికి ఝలక్ ఇచ్చేలా వ్యూహాలు సిద్ధం చేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే అయినా...మంత్రులయినా...మాజీ మంత్రులైనా...ఎంపీలయినా సరే...దుకాణం సర్దుకోవాల్సిందేనని ఖరాఖండిగా చెబుతున్నారు. ఎన్నికల బరిలోకి దించితే గెలుస్తున్నారా లేదా అన్న దానికే సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారు.

# తెరపైకి కొత్త చర్చ

విజయవాడ, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి : మరో రెండు మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలుజరగనున్న ఏపీలో జిల్లాల విభజన, కొత్త జిల్లాలకు పేర్లు, కొత్త జిల్లాలకు కేంద్రాల విషయం మరోసారి చర్చకు వస్తోంది. 2014 రాష్ట్ర విభజన తర్వాత.. 13 జిల్లాలుగా ఉన్న ఏపీని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. మరిన్ని జిల్లాలుగా మార్చింది. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మారుస్తామని ఎన్నికలకు ముందు వైసీపీ అధినేత, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు.. మరో 13 జిల్లాలను ఏర్పాటు చేశారు. వాస్తవానికి 25 పార్లమెంటు స్థానాలే ఉన్నాయి. అయితే అరకు.. పెద్ద నియోజకవర్గం కావడంతో దీనిని రెండుగా విభజించారు. దీంతో మొత్తంగా 26 జిల్లాలు ఏర్పడ్డాయి. ఇది ఒక సంచలనంగా అప్పట్లో వైసీపీ ప్రచారం చేసుకుంది. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలోనూ.. దీనినే ప్రచారం చేసుకుంటోంది. వైసీపీ వచ్చిన తర్వాతే.. కొత్తగా జిల్లాలు ఏర్పాటు చేశామని.. దీంతో ప్రభుత్వానికి.. ప్రజలకు మధ్య దూరం తగ్గిందని.. పాలన ప్రజలకు చేరువైందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే.. ఇదేసమయంలో కొన్ని చిక్కులు కూడా ఉన్నాయి. ఇవి ఎన్నికలపై ఎంత వరకు ప్రభావం చూపుతాయనేది కూడా.. వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను విభజించి ఏర్పాటు చేసిన ఒక జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలనేది కాపు సామాజిక వర్గం డిమాండ్‌గా ఉంది. అప్పట్లోనూ వీరు ఉద్యమించారు. కానీ, వైసీపీ పట్టించుకోలేదు. కానీ, టీడీపీ అదినేత చంద్రబాబు నిర్వహించిన బాదుడే -బాదుడు సభల్లో ఈ డిమాండ్‌పై స్పందిస్తూ.. తాము అధికారంలోకి వచ్చాక.. పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఈ వర్గం.. ఈ విషయాన్ని తరచుగా ప్రస్తావిస్తూనే ఉంది. ఇక, తూర్పుగోదావరి జిల్లాను విభజిస్తూ.. కొత్తగా ఏర్పాటు చేసిన కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టారు. ఈ క్రమంలో ఓ కీలక సామాజిక వర్గం యువత రెచ్చిపోయి.. దాడులు, విధ్వంసాలకు దిగింది. ఏకంగా మంత్రి ఇంటికే నిప్పు పెట్టింది. ఎమ్మెల్యే ఇల్లు, పోలీస్ స్టేషన్ కు కూడా నిప్పు పెట్టి విధ్వంసాలకు దిగింది. ఈ కేసులను ఇటీవలే వైసీపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అయితే.. ఇలా ఓ కీలక సామాజిక వర్గానికి మేలు చేస్తూ.. సర్కారు తీసుకున్న నిర్ణయంపై మెజారిటీ ఎస్సీ నాయకులు, ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు. ఈ ప్రభావం కూడా.. వచ్చే ఎన్నికల్లో వైసీపీపై పడుతుందనే అంచనా కనిపిస్తోంది. అదేవిధంగా ఉమ్మడి గుంటూరును విభజించి.. పల్నాడు జిల్లాను ఏర్పాటు చేశారు. అయితే.. ఈ జిల్లాలోనిమెజారిటీ ఎస్సీ సామాజిక వర్గం మాత్రం.. జిల్లాకు.. కవి జాషువా( పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలోనూ ఉద్యమాలు చేశారు. లేకపోతే.. బ్రహ్మనాయుడు పేరు పెట్టాలని కొందరు సూచించారు. తాజాగా ఈ విషయాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఇక, రాయచోటి కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాకు.... రాజంపేట ను కేంద్రంగా చేయాలని ఇక్కడి వారు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడా చేశారు. ఎమ్మెల్యే కుటుంబం సభ్యులు సైతం ఈఉద్యమాల్లో పాల్గొన్నారు. ఎన్నికల ముంగిట ఈ విషయం కూడా చర్చగా మారింది. మొత్తంగా చూస్తే.. వైసీపీకి కొత్త జిల్లాలు ఏర్పాటు చేశామన్న పేరు ఉన్నా.. అంతర్గత వ్యతిరేకతతో ఇక్కడ ఎన్నికలు ప్రభావితం అవుతాయనే చర్చ సాగుతుండడం గమనార్హం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## జనసేన పార్టీ రాజుపాలెం మండలం విస్తృతస్థాయి సమావేశం




రాజుపాలెం మండల ప్రజా పాలన ప్రతినిధి:ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనీష్ కుమార్ గారి ఆధ్వర్యంలో రాజుపాలెం మండల కేంద్రంలోగల పొత్తూరి వారి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజుపాలెం మండలంలో జనసేన పార్టీ చాలా బలంగా ఉంది అని, మన బలాన్ని సంఘటీతంగా ప్రతి ఒక్కరూ రాబోవు ఎన్నికలలో జనసేన-తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు తెలుగుదేశం పార్టీ వారితో ఇరువురు సమన్వయ పరుచుకుంటూ బలంగా కృషి చేయాలని అన్నారు. ఇక ఎన్నికలకు ఉంది కేవలం 80 రోజులు మాత్రమే మన ఆలోచనా పరిధి కేవలం మన లో ఉన్న చిన్న చిన్న సమస్యల మీద కాకుండా.మన భవిష్యత్తు గురించి మన పిల్ల భవిష్యత్తు గురించి ఆలోచించండి మన భవిష్యత్ బాగుండాలంటే కష్టపడదాం పని పని చేద్దాం ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందాం.మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారులు రావాలని తద్వారానే మనందరికీ, పేద బడుగు బలహీన వర్గాలకు మంచి జరుగుతుందని తెలియజేసి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి మల్లేశ్వరి, సత్తనపల్లి నియోజకవర్గ కార్యాలయ ఇన్చార్జి సిరిగిరి మణికంఠ, పట్టణ నాయకులు రాడ్లు శ్రీనివాసరావు, నకరికల్లు మండల ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, షేక్ నాగుల్ వలి, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు, బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ అభ్యర్థి గాంధీ సదాశివరావు,అల్లం శెట్టి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్,షేక్ సైదా,కార్యదర్శి కంభపాటి వర ప్రసాద్,సంయుక్త కార్యదర్శి చెవుల ఆంజనేయులు,గణపవరం గ్రామ అధ్యక్షుడు బెల్లంకొండ వాసు,పెద్ద నెమలిపురి అంకళ్ల డేవిడ్,కొండముడు గ్రామ అధ్యక్షుడుశ్రీను భాష,బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షులు గ్రంధి బాల ఆంజనేయులు, జనసేనపార్టీ జనసైనికులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# జగన్ కు అంబేద్కర్ విగ్రహం కలిసొచ్చేనా..?

విజయవాడ, జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి : భారత రాజ్యాంగ నిర్మాత డా.ఃఖీ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని విజయవాడ లో ఏపీ సీఎం జగన్ ఆవిష్కరించారు. 125 అడుగుల ఈ భారీ విగ్రహం దేశం లోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం గా రికార్డుల కెక్కింది. తెలంగాణ లో కూడా 125 అడుగుల ఎత్తున్న విగ్రహం ఉన్నా దాని బేస్ 50 అడుగులు ఉంటే ఏపీ విగ్రహం బేస్ 81 అడుగులు. దేశ ప్రజలందరికీ గౌరవనీయుడైన .అంబేద్కర్ ను దళితులు తమ ఆత్మ గౌరవ ప్రతీకగా చూస్తుంటారు. అయితే అంబేద్కర్ విగ్రహాల ను నిలబెట్టడం ద్వారా దళితుల ఓట్లు గంప గుత్తగా పార్టీలకు పడతాయా అంటే లేదనే గణాంకాలు చెబు తున్నా యి.తెలంగాణ ఏర్పాటు దగ్గర నుండి దళితులు కెసిఆర్ కు ఆయన పార్టీ కు అండగా నిలబడ్డారు దళితులు. దళిత ముఖ్యమంత్రి హామీ ను పక్కన బెట్టేసినా ఆయనకే పట్టం కట్టారు తెలంగాణ దళిత ఓటర్లు. తెలంగాణ లోని 119 అసెంబ్లీ స్థానాలకు గానూ 19 ఎస్సీ నియోజక వర్గాలు ఉ న్నాయి. 2018 ఎన్నికల్లో వీటిలో 16 సీట్లను టీఆర్ఎస్ గెలుచు కుంది. అప్పటి విపక్ష కాంగ్రెస్ కేవలం రెండు వాఅ సీట్లకు పరిమి తం అయింది. అయితే 2023 ఎన్నికల్లో పరిస్థితి తారుమారు అయింది. ఈ ఎన్నికల్లో ఃఖీా గా మారిన టీఆర్ఎస్ 5 సీట్లకు పడిపోతే కాంగ్రెస్ ఏకంగా 14



సీట్లకు ఎగబాకింది. తాము 147 కోట్ల తో నిలబెట్టిన అంబేద్కర్ విగ్రహం దళితుల ఓట్లను రాల్చక పోవడం కెసిఆర్ కు పెద్ద షాక్ నే మిగిల్చింది. అంతే కాదు దళిత బంధు స్కీం..బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ లకు దాదాపు 52 వేల కోట్ల కేటాయించామన్న ప్రచారం దళిత ఓట్లను ఆకర్షించలేక పోయా యి.మరోవైపు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ తో రిజర్వేషన్స్ పెంపు, ఉద్యోగాల కల్పన హామీల తో కాంగ్రెస్ వారిలో నమ్మకాన్ని కలిగించింది. దళితులు తాము కోరుకునేది అభ్యున్నతి..అధికారం లో వాటా తప్ప విగ్రహాల ద్వారా మెప్పు కోలు పనులు కాదని తమ ఓటు ద్వారా నాయకులకు తెలియ జేశారు.కేసీఆర్ లానే ఇంకా చెప్పా లంటే అంతకంటే పెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ లో నిలబె ట్టారు ఏపీ సీఎం జగన్. ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతోంది అంటూ జరుగుతున్న ప్రచారం అంత కంతకూ పెరుగుతున్న సమయ ంలో దళితుల్ని అట్టేపెట్టు కోవచ్చు అనేది వైసీపీ వ్యూహం గా విశ్లేష ణలు వెలువడుతున్నాయి. నిజానికి వైసీపీ ఆరంభం నుండి దళిత,క్రిస్టియన్ ఓట్లు జగన్ వైపే ఉన్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వారు జగన్ ను నెత్తిన పెట్టుకున్నారు. దానికి తగ్గట్టే తన మంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేశారు జగన్. అయితే ఈ నాలుగున్నర ఏళ్ల లో జరిగిన కొన్ని సంఘటనలు వైసీపీ ప్రభుత్వానికి మచ్చలుగా మారాయి.కోవిడ్ సమయం లో డాక్టర్ సుధాకర్ అంశం, కాకినాడ లో ఎమ్మెల్సీ అనంత్ బాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య, సీతా నగరం శిరో ముండనం కేసు, కడప లో డాక్టర్ అచ్చెన్న మర్డర్ లాంటివి ప్రభుత్వం పై విమర్శలు ఎక్కుపెట్టేలా చేశాయి. ఇక రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత నియోజక వర్గం కొవ్వూరు లో గల పోలీసులు వేధించారంటూ దళిత యువకుడు బొంతా మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహ త్యకు పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చ ను రేపింది. సాక్షాత్తూ హోం మంత్రినే ఆ యువకుడి గ్రామం దొమ్మేరు లోకి రాకుండా మూడు గంటల సేపు నిలిపి వేసారంటే ఆ ఘటన ఎంతటి వివాదాన్ని రేపిందో అర్ధం చేసుకో వచ్చు. ఇవన్నీ ఇండివిడ్యువల్ సంఘటనలు అయితే ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల లేమి..కార్పొరేషన్ ల నిధులు వాడేసుకున్నారన్న విమర్శలు గుప్పుస్తున్నారు విపక్ష నేతలు. అయితే ఇవన్నీ అసత్యాలు అనీ దళితుల పై దాడులు గత ప్రభుత్వ హయాం లోనే అధికం అని అప్పట్లో దేశం లోనే దళితుల పై దాడుల్లో ఏపీ 4వ స్థానం లో ఉ ండేదనీ.. జగన్ ప్రభుత్వంలో దళిత పథకాల అమలు లో ప్రతీ పైసా లబ్దిదారులకు నేరుగా చేరుతుంది అని మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. అయితే గణాంకాల కన్నా కళ్ల ముందు కనపించేవాటినే ప్రజలు ఎక్కువగా నమ్ముతారు. దళితులకు అధికారం ఇచ్చినా వారికి నిర్ణయాధికారం లేదని హోంమంత్రినే ఉదాహరణగా చూపిస్తున్నారు. దళితులు కీలక పదవులలో ఉన్నా వారికి కనీసం తమ నియోజకవర్గంపై సమీక్ష చేసే అధికారం కూడా ఇవ్వలేదని అంటున్నారు. కార్పొరేషన్ల ద్వారా ఎస్సీ యువతకు స్వయం ఉపాధి కల్పించాల్సిన నిధులు కూడా ఇవ్వలేదన్న అసంతృప్తి ఉంది.దేశ రాజ్యాంగ నిర్మాత గా ..అంబేద్కర్ ఎప్పుడూ ఆరాధ్యుడే. ఇలాంటి విగ్రహాల ఏర్పాటుకు ఆయన అర్హుడే. అయితే ఈ విగ్రహాల తోనే ఆయన ఆశయం నెరవేరినట్టు కాదు.బడుగు బలహీవర్గాల అభివృద్ధి కీ ..అధికారం లో తమ వంతు భాగస్వామ్యం కోసం పట్టు బడుతున్న దళితుల ఆకాంక్షలను అర్ధం చేసుకోకుండా కేవలం విగ్రహాల స్థాపన తోనే వారి ఓట్లు రావు అనేది ఇప్పటికే పొరుగు రాష్ట్రం లో రుజువైంది . మరి దళితుల అభిప్రాయం జగన్ ఇష్యూ లో ఎలా ఉండబోతుందో తెలియాలంటే కొంతకాలం ఆగాల్సిందే .

## శ్రీ చక్ర సిమెంట్స్ కాలనీలో అయోధ్య శోభాయాత్ర



కారంపూడి... జనవరి 22..ప్రజాపాలన ప్రతినిధి... మండలం లోని అయోధ్య బాల రాముడి ప్రతిష్ట మహొత్సవం సందర్భంగా నరసింహపురి కాలనీ శ్రీ చక్ర సిమెంట్స్ యాజమాన్యం మరియు డీలర్ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా శ్రీరాములవారి విగ్రహాలకు పూల దండలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముల వారి చిత్రపటాన్ని ఊరేగింపుగా శ్రీ చక్ర సిమెంట్స్ కాలనీ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు శోభాయాత్రలో జైశ్రీరామ్ అనే నినాదంతో శోభయాత్ర ముందుకు సాగింది అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు కారంపూడి శ్రీ చక్ర సిమెంట్ డీలర్ కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పంతంగి కోటేశ్వరరావు అండ్ సన్స్ ఆధ్వర్యంలో శ్రీరాములవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు



కారంపూడి... జనవరి22...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని బస్టాండ్ సెంటర్లోని పంతంగి గురవయ్య అండ్ సన్స్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ బాల రాముడు ప్రతిష్ట మహొత్సవం సందర్భంగా సోమవారం శ్రీరాముల వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి గురు ప్రసాద్, పంతంగి గురవయ్య, తెలగనేని లక్ష్మయ్య, సారధి, శ్రీకాంత్, మిరియాల అశోక్, చలవాది సాయి, చలవాది వెంకటేష్, సైదారావు, శెట్టి వినయ్ కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



**అయోధ్య రాములోరి సంబరాల్లో మేము సైతం అంటూ పాలకొల్లు నియోజకవర్గం కలగంపూడి గ్రామంలో భజనలతో అంబరాన్నంటిన సంబరాలు**

# బొత్సాకు బాగోలేదా..?

విజయనగరం, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి : మంత్రి బొత్స సత్యనారాయణ కంచుకోట చీపురుపల్లిలో ఎదురీదుతున్నారు. ఆయన ఇతర మండలాల్లో వెనుక బడినా మొరకముడిదాం అనే మండలంలో భారీ మెజార్టీ వస్తుంది. ఈ కారణంగా ఆయన స్వల్ప తేడాతో అయినా బయటపడుతూ వస్తున్నారు. కానీ ఈ సారి ఆ మొరకముడిదాం మొత్తం ఈ సారి బొత్సకు మూడిందన్న సంకేతాలు పంపుతోంది. పార్టీ క్యాడర్ అంతా గుడ్ బై చెప్పి టీడీపీలో చేరుతున్నారు. వారిని ఆపేందుకు బొత్స మేనల్లుడు చేస్తున్న ప్రయత్నాలు వికటిస్తున్నాయి. వారం రోజుల కిందట మండలంలో మేజర్ పంచాయతీ అయిన సోమలింగాపురం వైసీపీ నేతలంతా టీడీపీలో చేరిపోయారు. గురువారం చంద్రబాబు సమక్షంలో కోట్ల సుగుణాకర్ రావు అనే నేతతో పాటు మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు కూడా టీడీపీలో చేరారు. సుగుణాకర్ రావు పార్టీ మారడం బొత్సకు పెద్ద దెబ్బని భావిస్తున్నారు. ఆయనను ఆపేందుకు అన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. బొత్సకు ఏకపక్షంగా ఓట్లేసే గ్రామాల్లో ఇప్పుడు రెండు వర్గాలయ్యాయి. మరో వైపు టీడీపీ తరపున యువ నాయకుడు కిమిడి నాగార్జున సామాన్యుల్లో సామా న్యుడిగా తిరుగుతున్నారు. ప్రతీ గ్రామానికి వెళ్తున్నారు. అందర్నీ పలకరిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి అమెరికాలో మంచి ఉద్యోగం చేసుకుంటున్న ఆయన రాజకయాల కోసం అన్నీ వదిలేసి వచ్చా రు. ప్రభుత్వ నిర్వాకాలపై పోరా డుతున్నారు. మాజీ మంత్రి కిమిడి మృణాళిని కుమారుడు నాగార్జున. గత ఎన్నికల్లో చివరి క్షణంలో టిక్కెట్ దక్కించుకుని పోటీ చేశారు. ఓడిపోయినా నియోజక వర్గాన్ని అంటి పెట్టుకుని ఉన్నారు. ఆ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనిపిస్తున్నాయి.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బొత్స సత్యనారా యణకు...నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలే ఝలక్ ఇస్తున్నారు. అధికార పార్టీకి గుడ్ బై చెప్పి... ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పేసుకుంటున్నారు. బొత్స సత్యనారాయణ గెలుపులో కీలకంగా ఉన్న మెరక ముడిదాం మండలంలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, కోట్ల సుగుణాకరరావు తీర్థం పుచ్చుకున్నారు. గద్దే బాబు రావు... 1994,1999లో చీపురు పల్లి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా పనిచేశారు. గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు.అటు కోట్ల సుగుణా కరావు...విజయనగరం జిల్లా వయో జన విద్యా శాఖ ఉప సంచాలకుడిగా పనిచేశారు. ఇటీవల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. సుగుణాకరరావు తండ్రి కోట్ల సన్యాసి అప్పల నాయుడు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1962 ఎన్నికల్లో సన్యాసి అప్పలనాయుడు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. కోట్ల సుగుణాకరరావు కుటుంబానికి చెందిన వ్యక్తులే మెరక ముడిదాం మండల జడ్పీటీసీ సభ్యులుగా, మండలాధ్యక్షులుగా పనిచేశారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో...చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పలు పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు...వైసీపీ వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకుంటున్నారు. బొత్స అనుచరులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా...వలసలు మాత్రం ఆపలేకపోతున్నారు. కోట్ల సుగుణాకరరావుకు జిల్లా వ్యాప్తంగా బంధుత్వాలు, విస్తృత పరిచయాలు ఉన్నాయి. సుగుణాకరరావు బాటలోనే మరికొందరు నేతలు పయనించే అవకాశం ఉంది. బొత్స సత్యనారాయణకు చీపురుపల్లి నియోజకవర్గం పెట్టని కోట. ప్రస్తుతం జగన్ కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు. అంతకుముందు మున్సిపల్ మంత్రిగా పని చేశారు. బొత్స సత్యనారాయణ ...బొబ్బిలి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 1999లో ఎంపీగా గెలుపొందారు. 2004 నుంచి 2019 వరకు నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే...2014లో మాత్రమే ఓటమి పాలయ్యారు. 2004, 2009లో కాంగ్రెస్ తరపున, 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాల్లో భారీ పరిశ్రమలు, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, రవాణా, మార్కెటింగ్ శాఖల మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో మూడు సార్లు గెలిచిన ఏకైక రాజకీయ నేత. రాష్ట్ర రాజకీయాల్లో కీలకనేతగా ఎదిగారు. విజయనగరం జిల్లాలో ఏ పార్టీ మెజార్టీ నియోజకవర్గాల్లో గెలుపొందాలన్నా...బొత్స సత్యనారాయణ సపోర్టు తీసుకోవాల్సిందే. అంతలా విజయనగరం జిల్లాపై పట్టుబిగించారు.



# మరో జాబితా... హైటెన్షన్

విజయవాడ, జనవరి 22,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది.. మరోసారి అధికారమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ముందుకు దూసుకెళ్తోంది. ఇప్పటికే సర్వేల ఆధారంగా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్న వైఎస్ జగన్.. వ్యూహాలతో.. అస్త్రశస్త్రాలతో ముందుకువెళ్తున్నారు. పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చుతూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. సర్వేలు.. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు.. స్థానిక నాయకుల అంచనాలు.. బలం.. బలగం.. ఇలా చాలా అంశాలను పరిగణలోకి తీసుకుని.. నియోజక వర్గాల వారీగా సమీక్షలు జరుపుతూ.. ఇన్‌ఛార్జులను మారుస్తున్నారు. మొదటి విడతలో 11మంది.. సెకండ్ లిస్ట్‌లో 27మంది, మూడో లిస్ట్‌లో 21 మంది.. నాలుగో లిస్ట్‌లో 9మంది.. ఇలా నాలుగు విడతల్లో 58 అసెంబ్లీ,10 లోక్‌సభ స్థానాల ఇన్‌ఛార్జ్‌లని మార్చారు. 4 విడతల్లో 58 అసెంబ్లీ,10 లోక్‌సభ స్థానాల ఇన్‌ఛార్జ్‌లని మార్చిన వైసీపీ చీఫ్ జగన్.. త్వరలోనే మరో రెండు విడతల్లో అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని సమాచారం..త్వరలో వైసీపీ మరో 4 అసెంబ్లీ, 10 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ లిస్టుతోనే ఇంకా ముగియలేదని.. వైసీపీలో ఇన్‌ఛార్జ్‌ల మార్పుపై మరిన్ని కసరత్తులు కొనసాగుతున్నాయని.. చర్చ జరుగుతోంది. త్వరలోనే మరో రెండు జాబితాలు ఉంటాయని వైసీపీ అధిష్ఠానం చెబుతుండటంతో ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది. ఇదే జరిగితే.. మరో 8 నుంచి 10 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని, అలాగే నలుగురు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్‌ల మార్పు ఉండే ఛాన్స్ ఉన్నట్లు చెబుతున్నారు.అయితే ఈనెల 25లోపు ఈ మార్పులు చేర్పులన్నిటినీ పూర్తి చేయాలని సీఎం జగన్ భావిస్తున్నట్లు సమాచారం.. ఈనెల 25 నుంచి క్యాడర్‌తో సీఎం జగన్ సమావేశాలు చేపట్టబోతున్నారు. దీంతో అప్పటికల్లా ఇన్‌చార్జ్‌ల మార్పుల చేర్పుల ప్రక్రియను పూర్తిచేయాలని జగన్ భావిస్తున్నారు. దీంతో రాబోయే లిస్టుల్లో ఎవరి పేరు ఉంటుందో అన్న టెన్షన్ ఆ పార్టీ నేతల్లో కనిపిస్తోంది.



## బ్రేక్ ఈవెన్ సాధించిన "నా సామిరంగ"


టాలీవుడ్ స్టార్ హీరో, కింగ్ నాగార్జున ప్రధాన పాత్రలో, విజయ్ బిన్నీ దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ నా సామిరంగ. ఈ చిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14 న థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకు పోతుంది. వరల్డ్ వైడ్ గా ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ ను సాధించింది. ఈ ఏడాది హనుమాన్ తర్వాత, సూపర్ హిట్ గా నిలిచిన చిత్రం గా నా సామిరంగ నిలిచింది. ఈ చిత్రం లో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, అషికా రంగనాథ్, మిర్న మీనన్, రుక్సర్ ధిల్లాన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఎంఎం కీరవాణి సంగీతం అందించిన ఈ చిత్రం లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.



### 'హనుమాన్'కు ఊహించని సక్సెస్

విడుదలకు ముందే అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న 'హనుమాన్' సినిమా ఊహించని రీతిలో విజయాన్ని సొంతం చేసుకుంది. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వచ్చిన ఈ సినిమా సాంకేతికంగా ఆకట్టుకుందనే పేరు తొలిరోజు నుంచీ వచ్చింది. తెలుగులో ఈ సబ్జెక్టు కొత్త పోకడకి తెర లేపింది. హాలీవుడ్ సినిమాల్లో స్పైడర్‌మ్యాన్, ఐరన్‌మ్యాన్ తరహా పాత్ర 'హనుమాన్' చిత్రంలో చూసిన ప్రేక్షకులు ఎంతో థ్రిల్‌కి గురయ్యారు. చిన్నా, పెద్దా కలసి వచ్చి సినిమాని విజయవంతం చేశారు. తక్కువ బడ్జెట్‌లో రూపొందిన ఈ చిత్రం మొదటి నుండీ పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయింది. రెట్టింపు లాభాలను తెచ్చిపెట్టింది. ఈ వరసలో మరిన్ని సినిమాలు తీయనున్నట్టు దర్శకుడు విజయోత్సాహంతో ప్రకటించాడు.

### నాగార్జున 'నా సామిరంగ'




నాగార్జున ప్రతి సంక్రాంతికి ఓ సినిమా తప్పక విడుదల చేసే పనిలో ఉంటున్నారు. ఈ ఏడాది కూడా పల్లెటూరి నేపథ్యంలో 'నా సామిరంగ' చిత్రం ప్రేక్షకులను అలరించింది. వాస్తవానికి ఇది 'పొరింజు మరియమ్' అనే మలయాళ సినిమాకు తెలుగు రీమేక్. యాక్షన్, కామెడీ, పాటలు సందర్భానుసారంగా వస్తుంటాయి. పాత సినిమా కథలా ఉన్నా లవ్, యాక్షన్, ఎమోషన్ అన్ని అంశాలు ఉండేలా దర్శకుడు విజయ్ బిన్నీ జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సినిమాలో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ కనిపించి సందడి చేశారు.



### మెప్పించని సైంధవ్

వెంకటేష్ 75వ సినిమాగా వచ్చిన 'సైంధవ్' పెద్దగా ఆదరణకు నోచుకోలేదు. వెంకటేష్ టేకింగ్, యాక్టింగ్ ఫర్వాలేదనిపించినా స్క్రీన్‌ప్లేలో సాగదీత ధోరణి కనిపించింది. కథనంలో కూడా పొంతనలేని అంశాలను సృశించారు. దీంతో ప్రేక్షకులు గందరగోళానికి గురయ్యారు. మొదటి షో నుండే సినిమాపై అంచనాలన్నీ తలకిందులయ్యాయి. వెంకటేష్ సినిమాలకి ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్కువ. కానీ ఈ సినిమా అంతా యాక్షన్ మోడ్‌తో తెరకెక్కించారు. భావోద్వేగ అంశాల ప్రభావం పెద్దగా లేదు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు.


## అనాథ పిల్లల కోసం స్పెషల్ స్క్రీనింగ్




పలు సందర్భాల్లో తన పెద్ద మనసుని చాటుకున్న మహేష్‌బాబు తనయ సితార మరోసారి ఓ మంచి పనికి శ్రీకారం చుట్టింది.
చీర్స్ ఫౌండేషన్‌లోని అనాథ పిల్లల కోసం సంక్రాంతి కానుకగా విడుదలైన తన తండ్రి నటించిన 'గుంటూరు కారం' ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించింది.
మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో ఏఎంబీ సినిమాస్‌లో ఈ కార్యక్రమం జరిగింది.
చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని పసి హృదయాలకు సినిమాటిక్ ట్రీట్‌ను అందిస్తూ ఏఎంబీ సినిమాస్‌లో అద్భుత సాయంత్రం ఆవిష్కృతమైంది. పిల్లలతో పాటు, వారి సంరక్షకులు కూడా మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సితార ఘట్టమనేని తన సహజసిద్ధమైన ఆకర్షణతో, పిల్లలందరూ ప్రత్యేకంగా భావించేలా, సినిమా వేడుకలో భాగమయ్యేలా అద్భుతంగా హోస్ట్ చేయటం విశేషం. పిల్లల ఆనందం, ఉత్సాహం ఈ వేడుకకు అదనపు ఆకర్షణగా నిలిచాయి.
మహేష్‌బాబు ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం వెండితెర వెలుపల ఆనందాన్ని పంచాలనే ఘట్టమనేని కుటుంబం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపే అవకాశం రావడం పట్ల మహేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు.
మహేష్ బాబు ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంది. ఇప్పుడు ఈ ప్రత్యేక ప్రదర్శన సమాజంపై సానుకూల ప్రభావం చూపుతుంది. అనాథ పిల్లల సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తున్న చీర్స్ ఫౌండేషన్, మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో పిల్లలకు చిరస్మరణీయ అనుభవాన్ని అందించింది. ప్రత్యేక స్క్రీనింగ్ ప్రారంభమయ్యాక.. ఆనందోత్సాహాలు ఈ హృదయపూర్వక సినిమా వేడుక విజయాన్ని ప్రతిధ్వనించాయి.

## 'ది రాజా సాబ్' లో మరో సీనియర్ హీరో ?

కమర్షియల్ డైరెక్టర్ మారుతి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో 'ది రాజా సాబ్' అనే భారీ పాన్ ఇండియా సినిమాని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో తండ్రి పాత్ర కూడా ఉందని.. ఇప్పుడు ఆ పాత్రలో మరో సీనియర్ హీరో కనిపించే అవకాశం ఉందని.. సెకండ్ హాఫ్ లో ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే ఈ పాత్ర చాలా ఇంట్రెస్ట్ గా ఉంటుందని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు గానీ, ప్రభాస్ ఫ్యాన్స్ కి మాత్రం ఫుల్ కిక్ ఇస్తుంది. కాగా ఈ సినిమాలోని విజువల్స్ వండర్ ఫుల్ గా ఉంటాయని, ముఖ్యంగా ప్రభాస్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమా లో వచ్చే యాక్షన్ సీన్స్ మెయిన్ హైలైట్ గా నిలుస్తాయని తెలుస్తోంది. అలాగే ఇదొక మాస్ మసాలా ఎంటర్‌టైనర్ అని, ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉండబోతున్నారని తెలుస్తోంది. మొత్తమ్మీద మారుతి ఈ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన ఎలిమెంట్స్ ను సిద్ధం చేశాడట. ప్రభాస్ కి పూర్తిగా ఇది కొత్త జోనర్ అవుతుందట. కాగా ప్రభాస్ తో మారుతి హిట్ కొడితే.. ఇక మారుతి రేంజ్ మారిపోయినట్టే.




## వండర్స్ వన్‌డేలోనే జరగొచ్చు....

### పాట విడుదల చేసిన విశ్వక్‌సేన్



నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వినోదాత్మక చిత్రం 'కిస్మత్'. శ్రీనాథ్ బాదినేని దర్శకత్వం వహిస్తున్నారు. అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా టీజర్ విడుదల చేశారు. తాజాగా హీరో విశ్వక్ సేన్ 'కిస్మత్' సినిమా టైటిల్ సాంగ్ విడుదల చేశారు. మార్క్ కె.రాబిన్ ఈ పాటని కంపోజ్ చేశారు. హేమచంద్ర ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. "లెఫ్ట్ రైటై పోవచ్చు...లైఫే టర్న్ అయిపోవచ్చు... పట్టుకుంటే మన్ను కూడా మలబార్ గోల్డ్ అయిపోవచ్చు.... జాక్‌పాటే తగలొచ్చు.... ట్రాకే మారిపోవచ్చు... ఎప్పుడూ చూడని వండర్స్ వన్‌డేలోనే జరగొచ్చు..." పల్లవితో ఈ పాట సాగుతుంది. రియా సుమన్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని రాజు నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదలకానుంది.

## ఇద్దరు నాయికలతో విజయ్



విజయ్ దేవరకొండ నటించే కొత్త సినిమా గురించి కొత్త కబురు తెలిసింది. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ చిత్రం చేస్తున్నారు. వీడీ 12 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపొందనుంది. భారీ వ్యయంతో తెరకెక్కిస్తున్నారు. మార్చిలో షూటింగ్ ప్రారంభిస్తారు. ఇందులో నాయికగా శ్రీలీల నటిస్తుందని తొలిత ప్రచారం జరిగినా ఇప్పుడు మాత్రం యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రి నటించనుందని తెలిసింది. ఇప్పటికే ప్రాజెక్ట్ గురించి ఆమెకు వివరిస్తే నటించేందుకు అంగీకరించిందని సమాచారం.మరో పాత్రలో సప్తసాగరాలు దాటి ఫేమ్ రుక్మిణి వసంత్ నటించనుంది. ఈ ఇద్దరికి సంబంధించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఫ్యామిలీస్టార్ అనే సినిమా చేస్తున్నారు. ఇది ముగింపుదశలో ఉంది. ఇకపోతే విజయ్ కొత్త సినిమా యాక్షన్ థ్రిల్లర్‌గా ఉంటుందని, ఇందులో హీరో గూఢచారిగా కనిపిస్తారని సమాచారం.

## ఎవ్వరూ ఊహించలేరు



రాజు దుస్సా

'ఇది రియల్ టైమ్‌లో మీరు లైవ్‌లో కూర్చుని చూస్తే ఎదురుగా జరుగుతుందా అలా అనిపించేలా ఒక్క ఫ్రేమ్ కూడా ఎక్కువ రాకుండా కరెక్ట్‌గా '105 మినిట్స్' టైటిల్‌కి తగ్గట్టుగా కంప్లీట్ చేశాం' అని దర్శకుడు రాజు దుస్సా అన్నారు. హన్సిక ప్రధాన పాత్రలో నటించిన చిత్రం '105 మినిట్స్'. సింగిల్ క్యారెక్టర్‌తో సింగిల్ షాట్‌తో తీసిన చిత్రమిది. రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాన్ష్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ పతాకాలపై బొమ్మక్ శివ నిర్మించిన ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా ఈనెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రాజు దుస్సా మీడియాతో ముచ్చటించారు. 'మాది వరంగల్. సినిమాలపై ఆసక్తితో పరిశ్రమకి వచ్చా. మొదట బాలీవుడ్ ఇండస్ట్రీలో రైటర్‌గా పనిచేశాను. దర్శకత్వ ప్రయత్నాల్లో భాగంగా వచ్చిన సినిమా ఇది. ఒకటే క్యారెక్టర్‌ని ఒక పర్టికులర్ టైమ్‌లో ఒక లెన్తీ షాట్ తీస్తే ఎలా ఉంటుంది అనే ఆలోచన వచ్చింది. ఈ ఐడియా నిర్మాత బొమ్మక్ శివకి నచ్చడంతో ట్రాక్ ఎక్కింది. హన్సిక మా ప్రాజెక్టు ఒప్పుకోవడం చాలా హ్యాపీ. ఒక గ్లామర్ గర్ల్‌ని చాలా భిన్నంగా చూపించాం. హీరోయిన్ అంటే సాంగ్స్, రొమాన్స్ అని కాకుండా ప్రతి ఫ్రేమ్‌లో పెర్ఫార్మన్స్ ఉంటుంది. ఈ సినిమాలో సాంగ్స్ లేవు, ఎంటర్టైన్మెంట్ లేదు, డైలాగ్స్ కూడా లేవు. కానీ స్క్రీన్ ప్లే చాలా బాగుంటుంది. సహజంగా ప్రతి ఒక్కరూ తర్వాత ఏం జరుగుతుందా అని ఊహిస్తారు. ఛాలెంజ్ చేసి చెప్తున్నా మా సినిమాలో నెక్స్ట్ ఏం జరుగుతుందనేది తెలుసుకోవడం చాలా కష్టం. నెక్స్ట్ మినిట్ కాదు నెక్స్ట్ సెకండ్ కూడా ఏం జరుగుతుందనేది ఎక్స్పెక్ట్ చేయలేరు'.

## జాన్వీ కపూర్ పాత్ర పై కొత్త పుకారు




స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర'. ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. కాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. అయితే, తాజాగా ఆమె పాత్ర పై ఓ పుకారు ప్రస్తుతం షికారు చేస్తోంది. దేవర కథలో జాన్వీ కపూర్ పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేదు అని, కేవలం పాటల్లో మాత్రమే ఆమె పాత్ర హైలైట్ అవుతుంది అని, అంతకు మించి జాన్వీ కపూర్ పాత్రలో ఎలాంటి డెప్త్ లేదు అని వార్తలు వినిపిస్తున్నాయి. కాకపోతే, దేవర టీమ్ మాత్రం జాన్వీ కపూర్ పాత్ర కూడా కథలో కీలకం అని చెబుతుంది. కాగా దేవర కథ సముద్రం నేపథ్యంలో జరుగుతుందనే విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ పెర్ఫార్మెన్స్ ప్రతి ఒక్కర్ని ఆశ్చర్యానికి గురిచేస్తుందట. మరోవైపు ఈ సినిమా కోసం లెంగ్తీ షెడ్యూళ్లు ప్లాన్ చేస్తున్నాడు కొరటాల. కాబట్టి.. ఈ సినిమా షూట్ వేగంగా జరుగుతుంది. అన్నట్టు ఈ సినిమాలో ఎన్టీఆర్ లుక్ కూడా అదిరిపోతోందట. అందుకు తగ్గట్టుగానే తన పాత్ర కోసం తారక్ కూడా డిఫరెంట్ మేకోవర్ ట్రై చేస్తున్నాడు. మొత్తానికి ఈ సినిమా కోసం కొరటాల కూడా బాగా కసరత్తులు చేస్తున్నాడు. ఇప్పటికే ఎన్టీఆర్ కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి.



ప్రియమణి, శరణ్య నటించగా ఆసక్తిని కలిగిస్తున్న సిరీస్ 'భామాకలాపం 2 పై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అనుపమ పాత్రలో ప్రియమణి అమాయక ఇల్లాలుగా మెప్పించనుంది. శరణ్య పాత్రధారితో కలిసి సాహసంగా దోపిడీని ఎలా చేసిందనేది దాన్ని 'భామాకలాపం2'లో ఆసక్తికరంగా చూపించబోతున్నారు. అసలు ప్రియమణి పాత్రకు దోపిడీకి సంబంధమేంటనే ఆసక్తిని ప్రేక్షకుల్లో మరింతగా పెంచారు. అభిమన్యు తాడిమేటి తెరకెక్కించిన 'భామాకలాపం' 2022లో విడుదలై ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించిన థ్రిల్లింగ్ కంటెంట్‌తో భామాకలాపం 2తో ఎవరూ ఊహించనంత రీతిలో అందించబోతున్నట్లు స్నీక్ పీక్ ద్వారా తెలియజేశారు. డ్రీమ్ ఫార్మర్స్, బాపినీడు.బి, సుధీర్ ఈదర కలయికలో ప్రియ మణి ప్రధాన పాత్రలో నటించిన భామాకలాపం, విశ్వక్ సేన్ హీరోగా నటించిన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' సినిమా రూపొందిన సంగతి తెలిసిందే. ఈ రెండు చిత్రాలు థియేట్రికల్గా, ఓటీటీ పరంగా తిరుగులేని విజయాలను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు ప్రేక్షకులకు మరోసారి గొప్ప భామాకలాపం 2తో అందించబోతున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.